News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :148 | ఖమ్మం | ఆదివారం, జూలై 13, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## జీడీపీలో పది శాతం వాటాయే లక్ష్యం

- అధిక వడ్డీకి రుణాలతో అభివృద్ధిపై తీవ్ర ప్రభావం
- సీఎం రేవంత్‌రెడ్డి
- సీఎంతో ప్రధాని ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ మహేంద్రదేవ్ భేటీ
- ప్రొఫెసర్ మహేంద్రదేవ్‌ను సత్కరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో సందీప్‌కుమార్ సుల్తానియా



: తెలంగాణ రైజింగ్‌లో భాగంగా సమ్మిళిత అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడంతోపాటు వచ్చే పదేళ్లలో ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థికాభివృద్ధి సాధించే కార్యాచరణతో ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటా పది శాతం ఉండాలన్నది తమ లక్ష్యమని... ఇందులో భాగంగా సర్వీసు, తయారీ రంగాల అభివృద్ధి, పట్టణీకరణ, ఫోర్త్ సిటీ ఏర్పాటు, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించడం... ఇలా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఇటీవల ప్రధాని ఆర్థిక సలహా మండలి ఛైర్మన్‌గా నియమితులైన ప్రొఫెసర్ మహేంద్రదేవ్ వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలిసి 2047 వికసిత్ భారత్ లక్ష్యాలు, ఇందులో రాష్ట్రాల పాత్రపై చర్చిస్తున్నారు. అందులో భాగంగా శనివారం రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. విద్యార్థుల్లో నైపుణ్యాల అవసరాన్ని గుర్తించి...

వివరాలు 2లో..




# విదేశీ విద్య.. నైపుణ్యానికి ప్రామాణికం కాదు

- దేశంలో పీజీ విద్య, పరిశోధనల్లో నాణ్యత పెంపొందించాలి
- న్యాయవాద వృత్తిలో కఠిన సవాళ్లు
- 'నల్సార్' స్నాతకోత్సవంలో సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్

విదేశీ విద్య నైపుణ్యానికి ప్రామాణ ికం కాదని... బ్రాండ్ పేరుతో, ఒత్తిళ్లతోనో అక్కడికి వెళ్లరాదని, ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుని వెళ్లాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ బి.ఆర్.గవాయ్ అన్నారు. మన దేశంలో పీజీ విద్యాభ్యాసం, పరిశోధన అవకాశాలపై నమ్మకం లేకపోవడం వల్ల పలువురు విదేశాలకు వెళు న్నారని వ్యాఖ్యానించారు. దేశ న్యాయవ్యవస్థ ప్రయోజనాల పరిరక్షణకు, అత్యుత్తమ న్యాయవాదులను తీర్చిదిద్దేందుకు పీజీ విద్య, పరిశోధనల్లో ఎక్కువ పెట్టుబడి పెట్టాల్సిన అవసరముందని, వాటి ప్రమాణాలను మరింత మెరుగుపర్చాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ శామీర్‌పేటలోని నల్సార్ న్యాయ యూనివర్సిటీలో శనివారం నిర్వహించిన 22వ స్నాతకోత్సవానికి జస్టిస్ గవాయ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. "స్కాలర్‌షిప్ ఉంటే విదేశాల్లో విద్యాభ్యాసానికి వెళ్లవచ్చు.

రుణాలు తీసుకుని వెళ్లడం సరికాదు. విదేశీ విద్యాభ్యాసంతో ఒక్కో కుటుంబంపై రూ.60 లక్షల నుంచి రూ.70 లక్షల భారం పడుతోంది. అప్పులు చేసి పంపిస్తున్న కుటుంబాలు వాటిని తీర్చలేక ఇబ్బందులు ఎదుర్కొంటాయి. దానికంటే కొద్దిపాటి పెట్టుబడితో ఇక్కడే ప్రాక్టీస్ ప్రారంభించి, కొంత ఆర్జించిన తర్వాత విదేశాలకు వెళ్లి చదువుకోవచ్చు.

### న్యాయవాద వృత్తి సులభమైంది కాదు...

న్యాయవాద వృత్తి పవిత్రమైంది. అయితే, అంత సులభమైంది కాదు. కఠిన సవాళు ంటాయి. ఆదాయంపై హామీ ఉండదు. కోర్టుల ముందు, కక్షిదారుల ముందు ఎప్పటికప్పుడు రుజువు చేసుకోవాల్సి వస్తుంది. ఉన్నత నైపుణ్యాలతోనే కాకుండా సృజనాత్మక, నిర్మాణాత్మక ఆలోచనలతో రాణించవచ్చు. గంటల తరబడి పనిచేయాల్సి ఉంటుంది. ప్రపంచీకరణ నేపథ్యంలో నైపుణ్యంతో సంబంధం లేకుండా జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాల

వివరాలు 2లో..

## ట్రంప్ తారీఫ్‌ల మోత.. మెక్సికో,యూరప్‌లపై 30శాతం సుంకం




- ట్రంప్ మరో సంచలన నిర్ణయం... ఈసారి యూరప్ దేశాలే టార్గెట్!
- యూరప్ దేశాలతో పాటు, మెక్సికోపైనా సుంకాలు
- ఆగస్టు 1 నుంచి 30 శాతం సుంకాలు విధిస్తున్నట్టు ట్రంప్ ప్రకటన
- ప్రతీకార సుంకాలు విధిస్తే మరింత ఎక్కువ సుంకాలు విధిస్తామని హెచ్చరిక

వివరాలు 2లో..

## భద్రాచలం వద్ద గోదావరి ఉద్ధృతి.. 40.5 అడుగులకు చేరిన నీటిమట్టం



భద్రాచలం వద్ద గోదావరి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. శనివారం ఉదయానికి నీటిమట్టం 40.5 అడుగులకు చేరింది. ఎగువ నుంచి వస్తున్న వరదతో పాటు శబరి నది ఉద్ధృతి వల్ల గోదావరిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. రెండు రోజుల క్రితం 23 అడుగులు ఉన్న గోదావరి ప్రవాహం.. నేడు 40.5 అడుగులకు చేరింది. దీంతో స్నానఘట్టాల ప్రాంతంలోని చాలా మెట్లు వరదనీటిలో మునిగిపోయాయి.

వివరాలు 2లో..

## కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ఆమెకైనా స్పష్టత ఉందా?



- ఆ సమయంలో కవిత తీహార్ జైల్లో ఉన్నారు.. పోరాటం ఎప్పుడు చేశారు?: టీపీసీసీ చీఫ్ ప్రశ్న
- బీసీ రిజర్వేషన్ల పెంపు క్రెడిట్‌ను కవిత తీసుకోవడంపై మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు
- రిజర్వేషన్ల పెంపు ప్రక్రియను చేపట్టినప్పుడు కవిత జైల్లో ఉన్నారన్న టీపీసీసీ చీఫ్
- అసలు కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని నిలదీత

బీసీ రిజర్వేషన్ల పెంపు ప్రక్రియను తాము చేపట్టిన సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జైలులో ఉన్నారని, ఆమె ఎప్పుడు పోరాటం చేశారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల పెంపు క్రెడిట్‌ను కవిత తీసుకోవడంపై టీపీసీసీ చీఫ్ స్పందించారు.పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ బీసీలకు రిజర్వేషన్ల పెంపు అంశంపై ఎప్పుడూ దృష్టి పెట్టలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన రిజర్వేషన్ల పెంపును కవిత తన విజయంగా చెప్పుకోవడం హాస్యాస్పదమని అన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై ఆమె చెబుతున్న మాటలు విని తెలంగాణ సమాజం నవ్వుకుంటోందని ఎద్దేవా చేశారు. తీహార్ జైల్లో ఉన్న కవిత బీసీ

వివరాలు 2లో..

## నేడు లష్కర్ బోనాలు.. పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం రేవంత్



తెలంగాణలో బోనాల జాతర అంగరంగ వైభవంగా కొనసాగు తోంది. ఇప్పటికే గోల్కొండ బోనాలు ముగియగా సికింద్రాబాద్ లష్కర్ బోనాల జాతర నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు అధికారులు . జులై 13న సికింద్రాబాద్ ఉజ్జయిన మహంకాళి (లష్కర్) బోనాలు జరగనున్నాయి. ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. లక్షలాదిమంది భక్తులు తరలి వచ్చే అవకాశంతో అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తోంది ప్రభుత్వం. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటోంది. జులై 13వ తేదీ ఆదివారం మహంకాళి బోనాలకు ఉదయం 4.10 బ్రహ్మ ముహూర్తంలో అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుగుతాయి. ఆలయ ధర్మకర్త కుటుంబం నుంచి అమ్మవారికి తొలి బోనం సమర్పించనున్నారు. సోమవారం రోజు రంగం భవిష్యవాణి తో పాటు

వివరాలు 2లో..

## ఈ నెల 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన



- ఢిల్లీలో సీఎం చంద్రబాబు రెండ్రోజుల పర్యటన
- కేంద్రమంత్రులతో భేటీలు
- రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై చర్చ
- ఈ నెల 17న రాష్ట్రానికి తిరిగి రాక

వివరాలు 2లో..

## కాంగ్రెస్ తోనే రాష్ట్రాభివృద్ధి.. బీసీ రిజర్వేషన్లు ఘనత మాదే



పేదల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి. బీసీ రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత తమదేనన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు అండగా ఉండాలని కోరారు. నల్లగొండ జిల్లా దండంపల్లి లో రూ. 8 కోట్ల వ్యయంతో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు

వివరాలు 2లో..

## "చీకట్లో" వ్యాఖ్యల ఫలితం... పేర్ని నానిపై కేసు నమోదు

- చిక్కుల్లో పడిన వైసీపీ నేత పేర్ని నాని
- టీడీపీ నేత కనపర్తి శ్రీనివాసరావు ఫిర్యాదుతో అవనిగడ్డలో కేసు నమోదు
- వైసీపీ సమావేశాల్లో తీవ్ర వ్యాఖ్యలు చేసిన పేర్ని నాని
- రెచ్చగొట్టేలా ఉన్నాయంటున్న టీడీపీ నేతలు




:మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని చిక్కుల్లో పడ్డారు. ఆయనపై అవనిగడ్డ పోలీ స్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పామర్రు, అవని గడ్డ నియోజ కవర్గాల్లో జరిగిన వైసీపీ సమావేశాల్లో ఆయన చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఈ కేసుకు కారణం. టీడీపీ నేత కనపర్తి శ్రీనివాసరావు ఈ వ్యాఖ్యలపై ఫిర్యాదు చేశారు. పేర్ని నాని వ్యాఖ్యలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని ఆరోపించారు. పేర్ని నాని తన ప్రసంగంలో, "రప్పా రప్పా అని కేకలు వేయడం కాదు... చీకట్లో కన్ను కొడితే పని అయిపోవాలి. ఏదైనా చేయాలంటే నిశ్శబ్దంగా చేయండి, అరవకండి" అని అన్నారు. ఈ వ్యాఖ్యలను రహస్యంగా రాజకీయ హింసకు

వివరాలు 2లో..

# జీడీపీలో పది శాతం వాటాయే లక్ష్యం

- మొదటి పేజి తరువాయి
తమ ప్రభుత్వం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసిందని ఈ సందర్భంగా సీఎం తెలిపారు.

**రాష్ట్రాల ప్రగతితోనే దేశాభివృద్ధి**

సమాఖ్య విధానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం గౌరవించుకోవాలన్న ముఖ్యమంత్రి.. రాష్ట్రాల ప్రగతితోనే దేశం అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించామని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా పెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంతో పాటు సేవల రంగం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. సముచితమైన అవకాశాలు కల్పిస్తేనే రాష్ట్రానికి కంపెనీలు వస్తాయని చెప్పారు. హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్డు, దానికి అనుసంధానంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తున్నామని వివరించారు. అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలతో
అభివృద్ధి కార్యక్రమాలపై తీవ్ర ప్రభావం పడుతోందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. తిరిగి చెల్లింపులు కష్టమవుతున్నాయని, వాటి కోసమే రాష్ట్ర ఆదాయం ఖర్చు చేయాల్సి వస్తోందని తెలిపారు. ఆ రుణాలపై వడ్డీ తగ్గించుకోవటానికి ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. సమావేశంలో ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా పాల్గొన్నారు.

# విదేశీ విద్య.. నైపుణ్యానికి ప్రామాణికం కాదు

- మొదటి పేజి తరువాయి
నుంచి వచ్చేవారికి చిన్న యూనివర్సిటీల నుంచి వచ్చేవారి కంటే మంచి స్థానాలు లభిస్తున్నాయి. ఇది అనుచితమైనప్పటికీ వాస్తవం. న్యాయవాద వృత్తిలో అడ్డదారులుండవు. నిరంతర అధ్యయనంతోనే విజయం సాధ్యమవుతుంది. రాజ్యాంగం, సివిల్ లా, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, కాంట్రాక్ట్ లా వంటి చట్టాల గురించి తెలుసుకోవాలి. కుటుంబం, స్నేహితులు, పుస్తకాలు, కార్యాలయం, ఆరోగ్యం, ఊహాశక్తి అనే అంశాలను ఎప్పుడూ విస్మరించకూడదు.

**కేసుల విచారణలో అసాధారణ జాప్యం...**

న్యాయవ్యవస్థలో అనేక సవాళ్లున్నాయి. కేసుల విచారణలో అసాధారణ జాప్యం జరుగుతోంది. పరిష్కారానికి దశాబ్దాలు పడుతున్నాయి. అమాయకులు విచారణ ఖైదీలుగా జైళ్లలో మగ్గిపోతున్నారు. ఈ సమస్య పరిష్కారానికి నిపుణులు కృషి చేయాలి" అని జస్టిస్ గవాయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్.నరసింహ, హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ ఛాన్సలర్ జస్టిస్ సుజయ్‌పాల్, యూనివర్సిటీ వీసీ శ్రీకృష్ణదేవరావు, కేంద్ర సామాజిక న్యాయం, సాధికారతశాఖ కార్యదర్శి అమిత్ యాదవ్, పలువురు న్యాయమూర్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు పుస్తకాలను సీజేఐ, నల్సార్ లా జర్నల్‌ను సీఎం ఆవిష్కరించారు. ఎల్ఎల్‌బీతోపాటు పలు డిగ్రీల్లో ఉత్తీర్ణులైన సుమారు 450 మందికి స్నాతకోత్సవంలో పట్టాలు ప్రదానం చేశారు.

# ఈ నెల 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

- మొదటి పేజి తరువాయి
ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15, 16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు. జులై 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు.జులై 16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్ కు ముఖ్యమంత్రి హాజరవుతారు. 17వ తేదీ ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరుతారు.

# ఊబకాయం తగ్గిస్తాం

## దేశంలో 'వెగోవీ', 'మౌంజారో' బ్రాండ్ల పోటాపోటీ

## అవకాశం కోసం ఎదురుచూస్తున్న జనరిక్ కంపెనీలు



డెన్మార్క్‌కు చెందిన బహుళ జాతి ఔషధ సంస్థ నొవో నార్డిస్క్ మనదేశంలో 'వెగోవీ' అనే బ్రాండెడ్ ఔషధాన్ని విడుదల చేసింది. ఈ మందును ఊబకాయ చికిత్సలో వినియోగిస్తున్నారు. ఎంతో ఆదరణ పొందిన ఈ ఔషధాన్ని 5 రకాల డోసుల్లో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు నొవో నార్డిస్క్ ఇండియా వెల్లడించింది. వారానికి ఒకసారి తీసుకునే ఈ మందు 0.25 ఎంజీతో పాటు 0.5 ఎంజీ, 1 ఎంజీ, 1.7 ఎంజీ, 2.4 ఎంజీ డోసుల్లో లభిస్తుంది. ఒక నెలకు సరిపడా మందు ధర రూ.17,345- 26,050 వరకూ ఉంటుంది. మధుమేహం (షుగర్) వ్యాధి చికిత్సలో వినియోగించే 'ఒజెంపిక్' అనే బ్రాండెడ్ మందు కూడా ఈ సంస్థదే. 'సెమాగ్లుటైడ్' అనే ఏపీఐ (యాక్టివ్ ఫార్మా ఇన్‌గ్రేడియంట్)ని ఈ రెండు బ్రాండెడ్ మందుల్లో వినియోగిస్తున్నారు. కానీ 'ఒజెంపిక్'ను ఇంకా మనదేశంలో విడుదల చేయలేదు.

**వెగోవీ విడుదల ఎందుకంటే..**

మనదేశంలో ఊబకాయం, మధుమేహం వ్యాధిగ్రస్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. దాదాపు 25 కోట్ల మంది ప్రజలు అధిక బరువు, ఊబకాయంతో బాధపడుతున్నారని అంచనా. అందువల్ల 'వెగోవీ' ఔషధానికి పెద్ద మార్కెట్ లభిస్తుందని, అధిక అమ్మకాలు నమోదు చేసే అవకాశం ఉందని నొవో నార్డిస్క్ భావిస్తోంది. ఇప్పటికే ఈ విపణిలో ఈ మందుతో దేశీయంగా ఊబకాయం ఔషధాల మార్కెట్లో గట్టి పోటీ నెలకొన్నట్లు అవుతోంది. ఈ విభాగానికి చెందిన 'మౌంజారో' అనే బ్రాండెడ్ మందును ఎలీ లిల్లీ అనే మరొక బహుళ జాతి ఫార్మా కంపెనీ గత మార్చిలో మనదేశంలో విడుదల చేసింది. 'టిర్జెపటైడ్' అనే మాలిక్యూల్‌తో కూడిన 'మౌంజారో' బ్రాండు ఔషధ అమ్మకాలు ఎక్కువగా ఉన్నాయని ఎలీ లిల్లీ స్పష్టం చేస్తోంది.

'వెగోవీ' బ్రాండు మాత్రం 'సెమాగ్లుటైడ్' మాలిక్యూల్‌తో తయారైంది. ఈ మందు వాడితే బరువు తగ్గడంతో పాటు గుండెకూ ప్రయోజనాలు ఉంటాయని నొవో నార్డిస్క్ కంపెనీ వివరిస్తోంది. దీనికి సంబంధించిన క్లినికల్ సమాచారం విస్తృతంగా, వివరంగా అందుబాటులో ఉంది కూడా. ఈ ఔషధాలతో మనదేశంలో ఊబకాయం, మధుమేహం వ్యాధి ఔషధాల మార్కెట్ వేడెక్కినట్లు అవుతోంది. రెండు అగ్రశ్రేణి బహుళ జాతి ఫార్మా కంపెనీల మధ్య పోటీతో పాటు జనరిక్ ఔషధాలను ఆవిష్కరించడానికి దేశీయ ఫార్మా కంపెనీలు సిద్ధపడుతుండటమే ఇందుకు కారణం.

**ధరలు విదేశాల్లో కంటే తక్కువ**

నొవో నార్డిస్క్, ఎలీ లిల్లీ ఔషధాల ధరలు ఇతర దేశాలతో పోల్చితే మనదేశంలో తక్కువే. అయినా ఇక్కడి ప్రజల ఆదాయాల ప్రకారం చూస్తే, అధిక ధరల కిందే లెక్క. ధర ఇంకా తగ్గితేనే ఎక్కువ మంది ప్రజలు వాడే సానుకూలత ఏర్పడుతుంది. జనరిక్ ఔషధాల లభ్యత వల్ల ధరలు దిగివస్తాయని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. మనదేశంలో 'సెమాగ్లుటైడ్' పేటెంట్ గడువు వచ్చే ఏడాదిలో తీరిపోతోంది. దీంతో జనరిక్ ఔషధాన్ని తీసుకువచ్చేందుకు డాక్టర్ రెడ్డీస్, సన్ ఫార్మా, లుపిన్, బయోకాన్, నాట్కో ఫార్మా సిద్ధమవుతున్నాయి. వీటిని అడ్డుకునేందుకు బహుళ జాతి కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి. డాక్టర్ రెడ్డీస్‌పై ఇప్పటికే నొవో నార్డిస్క్ దిల్లీ హైకోర్టును ఆశ్రయించింది.

'మౌంజారో' బ్రాండు పేటెంట్ గడువు తీరడానికి ఇంకా రెండేళ్లు ఉంది. అందువల్ల అధిక ధరకు ఈ బ్రాండును నొవో నార్డిస్క్ విక్రయించగలుగుతోంది. ప్రస్తుతం మనదేశంలో దాదాపు 8 కోట్ల మంది మధుమేహం వ్యాధి బాధితులున్నారని.. 2045 నాటికి ఈ సంఖ్య 12 కోట్లకు మించుతుందని అంచనా. దీన్ని బట్టి ఈ మందులకు ఎంత పెద్ద మార్కెట్ ఉంటుందో స్పష్టమవుతోంది. ఎంత వీలయితే అంత ఎక్కువ వాటా దక్కించుకోవడానికి ఫార్మా కంపెనీలు పోటీపడతాయి.

## భద్రాచలం వద్ద గోదావరి ఉద్ధృతి.. 40.5 అడుగులకు చేరిన నీటిమట్టం

- మొదటి పేజి తరువాయి
దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద వరద ఉద్ధృతి కొనసాగుతోంది. సీత వాగు వద్ద నార చీరల ప్రాంతం, సీతమ్మ వారి విగ్రహం వరద నీటిలో మునిగిపోయింది. గోదావరిలో నీటిమట్టం 43 అడుగులకు చేరితే అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు.

## ట్రంప్ తారీఫ్‌ల మోత.. మెక్సికో,యూరప్‌లపై 30శాతం సుంకం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యూరోపి యన్ యూనియన్ (ఈయూ) మరియు మెక్సికో నుంచి దిగుమతి అయ్యే అన్ని వస్తువులపై ఈ ఏడాది ఆగస్టు 1 నుంచి 30 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం వాణిజ్య ఒప్పందాలలో సమతుల్యత సాధించేందుకు మరియు అమెరికా ఆర్థిక ప్రయోజనాలను కాపాడేందుకు తీసుకున్న చర్యగా ట్రంప్ వెల్లడించారు. ఈ ప్రకటన శనివారం నాడు ఆయన తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో లేఖ రూపంలో విడుదల చేశారు. ట్రంప్ తన లేఖలో, మెక్సికో డ్రగ్ ట్రాఫికింగ్ నియంత్రణలో విఫలమైందని, ముఖ్యంగా ఫెంటానిల్ సంక్షోభానికి కారణమైన కార్టెల్స్‌ను అరికట్టడంలో నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. అలాగే, యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య సంబంధాలు సమానత్వ ప్రాతిపదికన లేవని, దీర్ఘకాలంగా వాణిజ్య లోటు ఉందని, ఇయూ యొక్క సుంకాలు మరియు వాణిజ్య అడ్డంకులు దీనికి కారణమని పేర్కొన్నారు. తాజాగా తాను విధించిన సుంకాలు ఇప్పటికే ఉన్న స్టీల్ వంటి రంగాలకు సంబంధించిన లెవీలకు అదనం అని వివరించారు.అమెరికాతో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుతున్న ఈయూ, మెక్సికో దేశాలకు ఆగస్టు 1 వరకు గడువు ఇస్తామని, ఒప్పందాలు కుదిరితే సుంకాల రేట్లు తగ్గే అవకాశం ఉందని ట్రంప్ సూచించారు. అయితే, ఈ దేశాలు ప్రతీకార సుంకాలు విధిస్తే మరింత ఎక్కువ సుంకాలు విధిస్తామని హెచ్చరించారు.

ఈయూ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ ఈ సుంకాలు వాణిజ్య యుద్ధానికి దారితీస్తాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆగస్టు 1 లోపు ఒప్పందం కుదుర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సుంకాలు అమెరికా వినియోగదారులు, వ్యాపారాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. గతంలో ట్రంప్ విధించిన సుంకాలు ఆర్థిక మార్కెట్లలో అలజడి సృష్టించాయి.

## కాంగ్రెస్ తోనే రాష్ట్రాభివృద్ధి.. బీసీ రిజర్వేషన్లు ఘనత మాదే

- మొదటి పేజి తరువాయి
మంత్రులు పొన్నం ప్రభాకర్,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రవాణా శాఖ నుంచి ఏ అవసరమున్న నల్గొండ జిల్లాకు అధిక నిధులు ఇవ్వాలన్నారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

ఉచిత బస్సు వల్ల ప్రతి ఒక్కరు హైదరాబాద్ వెళ్ళుండటంతో బస్సుల్లో ప్రయాణికుల రద్దీ పెరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని చెప్పారు. రూ.6 వేల కోట్లు ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో పొన్నం ప్రభాకర్ కేబినెట్ లో కొట్లాడరని చెప్పారు. బీసీ రిజర్వేషన్ కాంగ్రెస్ చారిత్రాత్మక నిర్ణయమని చెప్పారు.

## నేడు లష్కర్ బోనాలు.. పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం రేవంత్

- మొదటి పేజి తరువాయి
అమ్మవారి అంబారి ఊరేగింపు, ఆదివారం రాత్రి, సోమవారం రాత్రి అమ్మవారి ఫలహర బండ్ల ఊరేగింపు ఉంటుంది. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం 6 క్యూలైన్ లు ఏర్పాటు చేశారు భక్తులు. బాట షోరూం నుంచి 2 , రాంగోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ నుంచి 2, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి 2 క్యూలైన్లు ఉన్నాయి. క్యూ లైన్ లో 16 మీటర్లకు ఒక ఎమర్జెన్సీ గేట్ ఏర్పాటు చేశారు. భారీ పోలీస్ బందోబస్తుతో పాటు 70 సీసీటీవి కెమెరాల నడుమ బోనాల జాతర జరగనుంది. భక్తులకు ఇబ్బంది కలగకుండా, మొబైల్ వాష్ రూమ్స్ ఏర్పాటు చేశారు. ఉదయం వేళల్లో రద్దీ ఉంటుంది కాబట్టి జోగినిలు, శివశక్తులకు దర్శనం చేసుకునేందుకు స్పెషల్ టైం కేటాయించారు. శివ శక్తులు, జోగినిల కోసం మధ్యాహ్నం 2గంటల నుంచి 4 గంటల వరకు సమయం కేటాయించారు. మహంకాళి పీఎస్ లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. టెంపుల్ కు రెండు కిలోమీటర్ల నుంచి బందోబస్తు, ట్రాఫిక్ డైవర్షన్స్ చేయనున్నారు. దాదాపు 1600 మంది పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. లక్షల మంది బోనాల జాతకం వచ్చే అవకాశంతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో బోనలా జాతర జరగనుంది. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేకంగా వాటర్ క్యాంప్స్ ఏర్పాటు చేశారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్స్, మినీ అబులెన్స్ ఏర్పాటు చేశారు. గతేడాది తో పోల్చుకుంటే ఈసారి బోనాల జాతరకు ఎక్కువ మంది వస్తారని అంచనా వేస్తున్నారు అధికారులు. వీఐపీ మూవ్మెంట్ ఎక్కువ ఉండే అవకాషం ఉండడంతో అందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఆషాఢ మాసంలో 30లక్షల మందికి పైగా భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. మహాలక్ష్మి పథకంతో బోనాల జాతరకు మహిళలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉండటంతో దాదాపు ఆర్టీసీ నుంచి హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల నుండి 175 స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసింది ఆర్టీసీ.

## కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ఆమెకైనా స్పష్టత ఉందా?

- మొదటి పేజి తరువాయి
రిజర్వేషన్ల పెంపు కోసం ఎప్పుడు పోరాటం చేశారని నిలదీశారు. అసలు కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు.కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలని అన్నారు. ఇలాంటి నిర్ణయాలని అభినందించేందుకు కూడా కేసీఆర్‌కు మనసు రావడం లేదని విమర్శించారు. గతంలో ఎన్నో బిల్లుల విషయంలో బీఆర్ఎస్ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి మద్దతు పలికిందని తెలిపారు. కానీ బీసీలకు మేలు జరిగే ఈ నిర్ణయంపై మాత్రం నోరు మెదపడం లేదని విమర్శించారు. కడుపునిండా విషం పెట్టుకొని కౌగిలించుకొన్నట్లుగా విపక్షాల ధోరణి ఉందని అన్నారు.

## "చీకట్లో" వ్యాఖ్యల ఫలితం... పేర్ని నానిపై కేసు నమోదు

- మొదటి పేజి తరువాయి
ప్రోత్సాహించేలా ఉన్నాయని టీడీపీ నాయకులు ఆరోపించారు. ఈ ప్రసంగం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అవనిగడ్డ నియోజకవర్గంలోని టీడీపీ, జనసేన నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ ఉద్రిక్తతలను పెంచి, హింసను రెచ్చగొట్టే అవకాశం ఉందని వారు హెచ్చరించారు.కనపర్తి శ్రీనివాసరావు తన ఫిర్యాదులో పేర్ని నానిని 'రైస్ స్కామ్‌స్టర్'గా పేర్కొన్నారు, ఆయన వ్యాఖ్యలు సమాజంలో అరాచకాన్ని సృష్టించవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కేసులో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

# బస్సు సర్వీస్ ప్రారంబించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.



- ఇల్లందు నుండి సర్వే తండా వరకు ఎమ్మెల్యే ప్రయానికులందరి తో కలిసి బస్సు ప్రయాణం..
- ఎమ్మెల్యే కోరం బస్సు సర్వీస్ కల్పించడంతో ఏజెన్సీ ప్రాంత ప్రజలు హర్షాతి రేఖాలు..
- నిరవేరిన మారుమూల ప్రాంత ప్రజల చిరకాలవాంఛ..
- సర్వీస్ ప్రారంబోత్సవంలో ఎమ్మెల్యేతో కలిసి పాల్గోన్న ఏఎంసి చైర్మెన్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 12,**మారుమూల ప్రాంత ప్రజల కోరిక మేరకు ఇల్లందు నుండి బోయితండా గ్రామ పంచాయితి (సర్వే తండా గ్రామం) వరకు టిజి ఆర్ టి సి బస్సు సర్వీస్ ఇల్లందు డిఫో నందు ప్రారంభించి,ఇల్లందు నుండి ప్రయానికులందరి తో కలిసి సర్వేతండా వరకు బస్సు ప్రయాణం చేసి సర్వేతండా గ్రామంలో జరిగిన ప్రారంబోత్సవ సభలో ముఖ్య అతిధిగా పాల్గోన్న లిఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య.వారి వెంట పాల్గోన్న ఇల్లందు మార్కెట్ చైర్మెన్ బానోత్ రాంబాబు.ఈ కార్యక్రమంలో ఇల్లందు ఆర్టీసి అధికారులు,ఇల్లందు మండలం మాజీ ఎంపిపి,వైస్ ఎంపిపి చీమల నాగరత్నంజానీ,మండల రాము, మండల రాము,ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు,డిసిసిబి డైరెక్టర్ జనగం కొటేశ్వరావు, టౌన్ నాయకులు మాడుగుల సాంబమూర్తి,బోళ్ళ సూర్యం,చిల్లా శ్రినివాసరావు, జాఫర్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అరెం కిరణ్, నాయకులు కిన్నెర నర్సయ్య, మాజీ ఎంపిటిసి క్రిష్ణ ప్రసాద్,చెన్నూరి క్రిష్ణ, చెన్నూరి శ్రీను,తాటి భిక్షం,దండుగుల శీవ,బండి ఆనంద్, బానోత్ శారద,పాయం స్వాతి,కల్తీ పద్మ, మంకిడి క్రిష్ణ, సంపత్,పొడుగు సంపత్,బానోత్ భాను చందర్, బానోత్ రమేష్,బానోత్ జగధీష్. గంగావత్ పిక్లా, గంగావత్ పట్టి తదితరులు పాల్గోన్నారు

# నవోదయ లో 3 సీట్లు సాధించిన సాయి ఎక్సలెంట్ విద్యార్థులు.

- అభినందించిన ఎంఈఓ ఝుంకిలాల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 12,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో పాపకొల్లు రోడ్డులో గల సాయి ఎక్స్ లెంట్ స్కూల్ విద్యార్థులు నవోదయలో 03 సీట్లు సాధించినందుకు శనివారం జూలూరుపాడు మండల విద్యాధికారి జుంకీలాల్ ప్రవేశ పరీక్ష లో విజయం సాధించిన విద్యార్థులను తన కార్యాలయంలో అభినందించారు . నవోదయలో అర్హత సాధించిన వారిలో 1).భరత్ కార్తికేయ తండ్రి నరసింహారావు ,2)నంద్రు విశ్వ సన్నిధ్ తండ్రి. గురుమూర్తి, 3) కొలిపోక యశ్వంత్,తండ్రి సురేష్ లు ఉన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను బయటకు తీసుకువచ్చి నవోదయ ప్రవేశ పరీక్షలో విజయం పొందేందుకు సాయి ఎక్స్ లెంట్ ఉపాధ్యాయుల ప్రతిభ ఎంతో గొప్పదని ఆయన అభినందించారు .భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల కోసం నిర్వహించే పోటీ పరీక్ష లో మరిన్ని విద్యాలయాల్లో సీట్లు సాధించేందుకు సాయి ఎక్స్ లెంట్ ఉపాధ్యాయులు, విద్యార్థులకు మరింత సాధన అందించి ఉత్తమ విద్యార్థులను మరింత మందిని తయారు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. స్కూల్ కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ఏదైనా విద్యార్థుల తో విజయం సాధిస్తూ సాయి ఎక్స్ లెంట్ స్కూల్ ను జిల్లా స్థాయిలో రాణిస్తున్నందుకు ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు మండల ప్రజలకు ప్రత్యేకమైన అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా సాయి ఎక్సెంట్ స్కూల్ కు పిల్లలను పంపిన తల్లిదండ్రుల నమ్మకాన్ని మరియు శ్రమతో పిల్లలకు అందుబాటులో ఉండి చదువు పట్ల శ్రద్ధ చూపించి వారి విలువైన సమయాన్ని విద్యార్థులకు కేటాయిస్తూ తోటి ఉపాధ్యాయుల సహకారంతో ఎంత విజయాన్ని సాధించామని అన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హుస్సేన్ నాగరాజు బండ్ల మధుసూదన్ రావు. కొలిపాక వెంకటేశ్వర్లు బండ్లనరసింహారావు కొలిపాకసురేష్ హలవత్ నరసింహారావు గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు

# యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఎడారి ప్రదీప్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలకు పాలాభిషేకం

- బీసీలకు 42% రిజర్వేషన్ల కొరకు అసెంబ్లీ తీర్మానం చేసి ఆర్డినెన్స్ పంపినందుకు యువ నాయకుల హర్షం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 12,**భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్ కూడలి నందు కులగణన చేసి దేశానికే ఆదర్శప్రాయంగా నిలిచిన కాంగ్రెస్ అగ్ర నేతలకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు..

అన్ని కులాలకు సమన్యాయం జరిగే విధంగా తెలంగాణలో అత్యధికంగా ఉన్నటువంటి బీసీల కోసం 42% స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లకు కొరకు మంత్రి మండలి తీర్మానం చేసి ఆమోదం తెలిపి, పంచాయతీ రాజ్ చట్టం 2018 సవరణ కొరకు ఆర్డినెన్స్ కోసం పంపడం జరిగింది దీనికి యావత్తు తెలంగాణ బిసి ప్రజలంతా హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఈ రిజర్వేషన్లు దేశంలో ఉన్నటువంటి ప్రతి రాష్ట్రానికి ఆదర్శప్రాయంగా నిలవాలని కోరారు

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రటరీ చింతిరాల సుధీర్ కుమార్, అసెంబ్లీ అధ్యక్షులు ఎడారి ప్రదీప్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు గాడి విజయ్, భద్రాచలం మండల అధ్యక్షులు ఆకుల వెంకట్, భద్రాచలం ఉపాధ్యక్షులు అనిల్, భద్రాచలం మండల జనరల్ సెక్రటరీ మాచినేని భాను దుమ్ముగూడెం అధ్యక్షులు సిద్ది ప్రవీణ్, చర్ల మండల అధ్యక్షులు జితేంద్ర, చింతిరాల అరుణ్ రాజ్, సాయి, భార్గవ్, శ్యామ్, గొడుగు సాయి, నాగరాజు, సుభాని, భాను,సన్నీ, రేవంత్ తదితర యువ నాయకులు పాల్గొన్నారు

# కల్లూరు మండలం రైతుల పంట పొలాలకు తక్షణమే నీరు అందిస్తాము అని తెలియజేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి,డాక్టర్ మట్టా దయానంద్...



**సికే న్యూస్ ప్రతినిధి** సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలం కు చెందిన రైతు సోదరులు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ని, డాక్టర్ మట్టా దయానంద్ ని కలిసి పంట పొలాలకు సాగర్ కాలువ నుండి నీరు విడుదల చెయ్యాలి అని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాగమయి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కి మరియు ఇరిగేషన్ ఎస్ ఈ తో రైతు పంట పొలాల ప్రస్తుత పరిస్థితి వివరించగ సోమవారం నాడు సాగర్ కాలువ నుండి కల్లూరు మండలం రైతుల పంట పొలాలకు నీరు విడుదల చేస్తాము అని హామీ ఇచ్చారు....రైతుల సమస్యలు కోసం వెంటనే స్పందించి పరిష్కారం చూపిన స్థానిక సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి కి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసిన కల్లూరు మండలం రైతు సోదరులు.... ఈ కార్యక్రమం లో కల్లూరు ఏ ఎమ్ సి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండలం, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతు సోదరులు పాల్గొన్నారు...

# ప్రతి నెల 07వ తేదీ కల్లా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు చెల్లించాలి.

- ఐ ఎఫ్ టి యు డిమాండ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 12,**ప్రతి నెల ఏడవ తేదీ కల్లా సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాల చెల్లింపుకు యాజమాన్యం చర్యలు చేపట్టాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు మణుగూరు బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం కొండాపురం సి ఎస్ పి డీజీఎం ఈ అండ్ ఎం ఆర్ఎస్ గౌడ కి కాంటాక్ట్ కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు సంబంధించి ప్రతినెల 07వ తేదీ కల్లా వేతనాల చెల్లించాలని కార్మిక చట్టాలు ఒకవైపు సింగరేణి యాజమాన్యం ఒకవైపు ఆదేశాలు ఉన్నప్పటి కీ ఆచరణలో జీతాల చెల్లింపులో కాంటాక్ట్ కార్మికుల తమ బ్యాంకు ఖాతాలో జమ చేయడంలో జాప్యం జరుగుతోందన్నారు ప్రత్యేకించి కోల్ బెల్ట్ ప్రాంతంలో రెండవ తేదీ నుంచి ఎనిమిదవ తేదీ వరకు కార్మికుల కుటుంబాల పిల్లల చదువులు నిత్యావసరస్తులు పాలు ఇంటి అద్దె పొదుపు గ్రూపులు ఇలా ప్రతిదీ లావాదేవీలు జరుగుతాయని జీతాల చేలుపులు జాతీయ జరగటంతో కాంటాక్ట్ కార్మికుల కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పరిష్కారంగా ఏడవ తేది కల్లా కాంట్రాక్టర్లు వేతనాలు చెల్లించే విధంగా సింగరేణి యాజమాన్యం చర్యలు చేపట్టాలని కోరారు అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి రక్షణ పరికరాలు ఇతర పరికరాలతో పాటు యూనిఫామ్ కూడా ఇచ్చే విధంగా యాజమాన్యం తగు చర్యలు చేపట్టాలని ఆయన వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్, నాయకులు తాటి లక్ష్మీ నారాయణ, జి సంజీవరావు, బి నాగేష్ పోనీ బోయిన వెంకటేశ్వర్లు, ఎం ఆనంద్, ఆర్ లింగయ్య, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి...

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు...**



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయింది అని, ప్రజల్లో వ్యతిరేకత వుంది అని, రాబోయే కాలంలో ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. శనివారం సిపిఎం ఖమ్మం వన్ టౌన్ , టూ టౌన్ కమిటీల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరగబోయే రాజకీయ శిక్షణా తరగతులు పార్టీ జిల్లా ఆఫీస్ లో ప్రారంభం అయ్యాయి. ముందుగా పార్టీ జెండాను జిల్లా సీనియర్ నాయకుడు ఏ సుబ్రహ్మణ్యం కుమార్ ఆవిష్కరణ చేశారు ఈ క్లాసులకి ప్రిన్సిపాల్ గా సిపిఎం పార్టీ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ వ్యవహరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చేముందు స్విసు బ్యాంకులో ఉన్న నల్ల డబ్బులు వెలికి తీసి ప్రజల ఖాతాలలో ఒక్క కుటుంబానికి 15 లక్షల రూపాయలు వేస్తానని చెప్పాడు అంతేకాకుండా నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఆయన చెప్పిన ప్రకారం ఇప్పటివరకు 22 కోట్లు ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని కానీ ఎక్కడ కూడా ప్రభుత్వ ఉద్యోగాల కేంద్రం నోటిఫికేషన్లో ఒక్కటి కూడా పడలేదు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాకముందు ఆరు గ్యారెంటీ ల పేరుతోటి హామీలు ఇవ్వడం జరిగింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలోవిఫలం మయ్యాడు. అని తెలిపారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2000 పెన్షన్ను 4000 రూపాయలు పెంచుతానని పెంచలేదు. అని విమర్శించారు కొత్తరేషన్ కార్డు ఇస్తానని అవి కూడా ఇవ్వలేదు. మహిళలకు 2500 రూపాయలు చొప్పున నెలకు ఇస్తానని చెప్పడం జరిగింది. డబల్ బెడ్ రూమ్ ఇల్లులు, ఐదు లక్షల రూపాయల లోను, ఇళ్ల స్థలాలు లేనివారికి ఇళ్ల స్థలాలు ఇస్తానని చెప్పడం జరిగింది అని ఇలాంటి ముఖ్యమైన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుంది. అని విమర్శిస్తున్నారు కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలను అమలు చేసే వరకు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన అన్నారు. అనంతరం మధ్యాహ్నం క్లాస్ ను పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ బోధించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, పార్టీ వన్ టౌన్ కార్యదర్శి ఎస్ కె నాగులు మీరా, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు నర్రా రమేష్,ఎస్ కె బేగం , సి హెచ్ భద్రం తదితరులు పాల్గొన్నారు

# రేపు జర్నలిస్టుల మహాసభను విజయవంతం చేయండి



- ముఖ్య అతిథులుగా మంత్రి తుమ్మల, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాం నారాయణ
- టియుడబ్ల్యూజే(ఐజేయూ) ఖమ్మం నగర కమిటీ

**సికే న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే- ఐజేయూ) యూనియన్ ఖమ్మం నగర మహాసభ ఈ నెల 13న (ఆదివారం) ఉదయం 10 గంటలకు ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో జరుగుతుందని యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు మైస పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ ల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు, (టీయూడబ్ల్యూజే- ఐజేయూ) రాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ హాజరవుతారని పేర్కొన్నారు. అతిథులుగా యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ , రాష్ట్ర సమితి సభ్యులు సామినేని మురారీ, యూనియన్ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరావు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి కనకం సైదులు, ఇతర జిల్లా నగర నాయకులు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, డెస్క్ జర్నలిస్టులు, కెమెరా వీడియో జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ మహాసభలో ఖమ్మం నగరంలో ఉన్న జర్నలిస్ట్ లు పెద్దసంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని నగర నాయకులు విజ్ఞప్తి చేశారు.

# చట్లపర్తి రాంరెడ్డి మృతి బాధాకరం

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**




**సికె న్యూస్ ప్రతినిధి దేవరకొండ:** గుడిపల్లి గ్రామానికి చెందిన చట్లపర్తి రాంరెడ్డి మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం హైదరాబాద్ బైరామల్ గూడా లో రాంరెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని రాంరెడ్డి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... . ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి, గోలి గిరి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం చారిత్రాత్మక నిర్ణయం

**తెలంగాణ బీసీ మహాసభ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా సంబరాలు**

**తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్, బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యూసెట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో**

**సి కే న్యూస్ షాద్ నగర్:జూలై 12:**బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యూసెట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో షాద్నగర్ పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ దగ్గర మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా సంబరాలు జరుపుకోవడం జరిగింది.బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ
తెలంగాణ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించడం ఎంతో హర్షించదగ్గ విషయం అనీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం. ఇది బీసీ ల చిరకాల స్వప్నం ఈ నిర్ణయంతో బీసీలకు రాజకీయంగా సామాజికంగా ప్రాధాన్యత లభిస్తుంది. బీసీల అభ్యున్నతికి కట్టుబడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకరర్,స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ గార్లకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ మహాసభ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు కే కృష్ణాజి , రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా భరత్, మాధవాచారి, వేణుగోపాల్, హైదరాబాద్ జిల్లా జగన్ గౌడ్, నరేష్ , నరసింహ, తదితరులు పాల్గొన్నారు



# స్థానిక ఎన్నికలను వాయిదా వేయడానికే బిసిలకు రిజర్వేషన్ డ్రామా



- బిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు
- కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో పేర్కొన్న ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు
- బిసి ఉపకులాల వర్గీకరణ ఊసే లేదు
- ఎంబిసి లకు మంత్రి వర్గం ఏర్పాటు ఏమైంది
- బీసీ బిల్లు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఘరానా మోసం చేస్తుంది.
- అఖిలపక్షం పెట్టకుండా ఏకపక్షంగా చేయడం బీసీలను అన్యాయం చేయడమే
- బిల్లు ఆమోదం కోసం కేంద్రం వద్ద రేవంత్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదు
- గతంలో బీహార్,రాజస్థాన్,కేరళ లో ఇలాంటి జీఓలు ఇస్తే కోర్టుల్లో నిలబడలేదు.
- తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టకుండా 70 శాతం రిజర్వేషన్లు ఎలా అమలవుతాయి?
- 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, అప్పటివరకు వదిలి పెట్టే ప్రసక్తే లేదు.
- ఏం ఒరగ పెట్టారని పాలాభిషేకాలు
- దేవరకొండలో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**సికే న్యూస్ ప్రతినిధి దేవరకొండ:** స్థానిక ఎన్నికలను వాయిదా వేయడానికే బిసిలకు రిజర్వేషన్ డ్రామా అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ......బిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు అని ఆయన అన్నారు.కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో పేర్కొన్న ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు అని ఆయన గుర్తు చేశారు.బిసి ఉపకులాల వర్గీకరణ ఊసే లేదు అని తెలిపారు.ఎంబిసి లకు మంత్రి వర్గం ఏర్పాటు ఏమైంది అని అడిగారు.బీసీ బిల్లు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఘరానా మోసం చేస్తుంది. అఖిలపక్షం పెట్టకుండా ఏకపక్షంగా చేయడం బీసీలను అన్యాయం చేయడమే అని ఆయన అన్నారు.బిల్లు ఆమోదం కోసం కేంద్రం వద్ద రేవంత్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదు అని ఆయన తెలిపారు.గతంలో రాజస్థాన్, కేరళ, బీహార్ లో ఇలాంటి జీఓలు ఇస్తే కోర్టుల్లో నిలబడలేదు అని ఆయన తెలిపారు.తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టకుండా 70 శాతం రిజర్వేషన్లు ఎలా అమలవుతాయి? 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, అప్పటివరకు వదిలి పెట్టే ప్రసక్తే లేదు అని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణలో 20 నెలలు గడుస్తున్నా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా బీసీలను మోసం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.

కేంద్ర ప్రభుత్వం చట్టం చేస్తే బీసీ రిజర్వేషన్ అమలవుతుందని రేవంత్ రెడ్డి కి కూడా తెలుసని, అయినారాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తో బీసీ రిజర్వేషన్లు ఎలా సాధ్యమన్నారు. తెలంగాణలో ఇప్పటికే 56 శాతం రిజర్వేషన్లు అమలులో వుంది. బీసీ డిక్లరేషన్ సభలో బిజెపి గానీ కేంద్ర ప్రభుత్వం పేరు ఎత్తకుండా..సుప్రీం కోర్టు గోడలు బద్దలు కొట్టి అయినా బీసీ రిజర్వేషన్లు తెస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం మీద నెట్టేస్తూ బీసీలను మోసం చేస్తుందన్నారు.తెలంగాణ బిసి ప్రజలు, బీసీ మేధావులు అన్నీ గమనిస్తున్నారు. బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ఎంబిసిలకు మంత్రిత్వ శాఖ కేటాయిస్తామని, బిసిలలో ఉప కులాలకు రిజర్వేషన్లు ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ పార్టీ...ఇవి కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదు కదా..ఇది చేయలేని రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల కపట నాటకం ఆడుతూ పాలాభిషేకాలు చేసుకోవడం ఎంతవరకు సబబమని విమర్శించారు. ఏం సాధించారని పాలాభిషేకాలు చేసుకుంటున్నారని, స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికి రేవంత్ అమలుకు సాధ్యం కానీ విధంగా నడుచుకుంటూ బీసీ రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ విమర్శించారు.

విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు టి వి ఎన్ రెడ్డి, వెలుగురి వల్లపు రెడ్డి, మాజీ పి ఏ సి ఎస్ ఛైర్మన్ ముక్కమల్ల బాలయ్య,మాజీ వైస్ ఎంపీపీలో చింతపల్లి సుభాష్, ఆర్వపల్లి సరిత నరసింహ, గాజుల ఆంజనేయులు, మాధవరం జనార్దన్ రావు,నీల రవికుమార్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ,రాయినబోయిన శ్రీను, బొడ్డుపల్లి మహేందర్, అరెకంటి రాములు, కేతావత్ శంకర్ నాయక్, ఎర్ర యాదగిరి,సత్యనారాయణ,కడారి సైదులు,గోసుల శివ, కర్నాటి రవి,శిమర్ల కృష్ణ, రమావత్ తులసిరామ్, గుండాల వెంకట్, ఆడారపు హరికృష్ణమైనంపల్లి ప్రవీణ్,శ్రీశైలం, వడ్త్య గణేష్,నార్య నాయక్,తదితరులు ఉన్నారు.

# ఆర్డినెన్స్ పేరుతో కాంగ్రెస్ మరో మోసం

- బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు

**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం**




ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ ను అటకెక్కించిన కాంగ్రెస్ సర్కార్.. ప్రస్తుతం ఆర్డినెన్స్ పేరుతో మరో మోసానికి తెరలేపిందని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. స్థానిక ఎన్నికల ముందు 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తేల్చకుండా కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. ఇప్పుడు ఆర్డినెన్స్ అంటున్న ప్రభుత్వం.. కులగణన పేరుతో ఆరు నెలల పాటు కాలయాపన ఎందుకు చేసిందో చెప్పాలని నిలదీశారు. రాష్ట్ర సర్కార్.. బీసీ కమిషన్ పేరు చెప్పి కొంతకాలం, డెడికేటెడ్ కమిషన్ పేరుతో మరికొంతకాలం, ఢిల్లీకి బిల్లు పంపి ఇంకొంత కాలం సమయం గడిపిందని మండిపడ్డారు. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై చిత్తశుద్ధి లేకే ఇలా చేస్తూ వస్తున్నదని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల అమలు కాలయాపనకే రేవంత్ సర్కారు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. చట్టబద్ధత లేని ఆర్డినెన్సు న్యాయస్థానాల ముందు నిలబడబోవని స్పష్టంచేశారు. ప్రభుత్వ అసంబద్ధ, గందరగోళ నిర్ణయాలతో తెలంగాణ బీసీ వర్గాలు నష్టపోతాయని ఆందోళన వ్యక్తంచేశారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉండి ఉంటే ఢిల్లీకి వెళ్లినపుడు కనీసం ఒక్కసారైనా బీసీ బిల్లు గురించి ప్రధానితో ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు. తన సీటును కాపాడుకునే ప్రయత్నం తప్ప, రేవంత్ రెడ్డికి బీసీల సమస్యలు పరిష్కరించడంపై లేదని తెలిపారు. రేవంత్ రెడ్డి తన నిజాయితీని నిరూపించుకునేందుకు తక్షణమే 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి స్థానిక ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# నల్లపోచమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే దంపతులు



**సికే న్యూస్ ప్రతినిధి నారాయణఖేడ్:** కల్హేర్ మండలం ఖానాపూర్ (కె) గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మరియు జయశ్రీ రెడ్డి ల దంపతులు..

శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి దయవలన నారాయణఖేడ్ నియోజకవర్గంలోనీ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్షాలు సకాలంలో కృషి పంటలు బాగా పండి సంతోషంగా జీవించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మహా రెడ్డి వారి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు ఉన్నారు.

# తాపీమేస్త్రి కుటుంబానికి 'పరివర్తన యశోద ఫౌండేషన్' ఆధ్వర్యంలో చేయూత.

- 25 కేజీల బియ్యం, రూ.3వేల నగదు అందజేత.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 12,** బూర్గంపహాడ్ మండలంలోని నాగినేనిప్రోలు ప్రోలు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన తాపీమేస్త్రి రాము ఇటీవల అనారోగ్యానికి గురై మరణించడం జరిగింది. కడు పేద కుటుంబానికి చెందిన రాము మరణంతో వారి కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి, ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. తాపీమేస్త్రి రాము కుటుంబ పరిస్థితి తెలుసుకున్న భద్రాచలం లోని 'పరివర్తన యశోద ఫౌండేషన్' వారు దాతల సహకారంతో శనివారం 25 కేజీల బియ్యంతో పాటు రూ.3వేల నగదును బాధిత రాము కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా 'పరివర్తన యశోద ఫౌండేషన్' అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిరుపేద కుటుంబమైన తాపీమేస్త్రి రాము కుటుంబానికి సహాయం చేసేందుకు భద్రాచలంలోని అప్పన్నదాసబాబు గారు, కృష్ణ శ్రీనివాస వాల్మీకి (మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి) లను సంప్రదించగా వారు మంచి మనస్సుతో ముందుకు సాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 'పరివర్తన యశోద ఫౌండేషన్' 'పరివర్తన యశోద ఫౌండేషన్' అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లుతో పాటు దాతలు అప్పన్నదాస్ బాబు, కృష్ణ శ్రీనివాస వాల్మీ, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



**సీ కే న్యూస్ :** టెక్కలి ఆదిత్య కళ్యాణ మండపంలో వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ గారి ఆధ్వర్యంలో బాబుష్యూరిటీ- మోసం గ్యారంటీ కార్యక్రమం పై జరిగిన టెక్కలి నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం.. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ గారు,, శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ తమ్మినేని సీతారాం గారు, మాజీ మంత్రివర్యులు డాక్టర్ సీదిరి అప్పలరాజు గారు, జిల్లా పార్టీ పరిశీలకులు కుంభ రవిబాబు గారు,ఎమ్మెల్సీ నర్తు రామారావు గారు,టెక్కలి జడ్పిటిసి దువ్వాడ వాణి గారు నాలుగు మండలాల జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు,నియోజకవర్గ మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మెగా ఆధార్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు.




- భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 12,**

ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ఈనెల 14,15 ,16 తేదీలలో భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మెగా ఆధార్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశానుసారం భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపాడు మండలాల ప్రజలు ఆధార్ కార్డులో తప్పులున్నవారు, కొత్త సమాచారం జత చేయాలనుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

ఈ ఆధార్ క్యాంపులో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేదీ సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నెంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలతో పాటు ప్రత్యేకంగా ఐదు మరియు 15 సంవత్సరాల వయసు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందని, అలాగే 0-5 వయసు కల పిల్లల ఆధార్లు తల్లిదండ్రుల పేర్లను జత చేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.

ఆధార్ క్యాంపులకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేశామని, మంచినీటి సౌకర్యం మరియు ఎవరైనా అస్వస్థకు గురి అయితే అత్యవసర చికిత్సలు అందించడానికి మెడికల్ క్యాంపును కూడా ఏర్పాటు చేశామని, అందుకు నాలుగు మండలాల ప్రజలు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ క్యాంపులకు వచ్చి ఆధార్ కార్డులో ఉన్న సమస్యలను నివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు.



# మెడికల్ గ్రౌండ్స్ ద్వారా చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 12,** మణుగూరు ఏరియా లోని సింగరేణి ఉద్యోగులు నివాసముంటున్న పివి కాలనీ ఎం సీ మరియు టి-2 టైప్ క్వార్టర్స్ ను మెడికల్ గ్రౌండ్స్ ద్వారా ఛేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను క్వార్టర్ ఎలట్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఎస్ఓటు జీఎం కార్యాలయం నందు కౌన్సిలింగ్ నిర్వహించబడినది.

ఏరియా క్వార్టర్ ఎలట్మెంట్ కమిటీ అధికారి, ఎస్ఓ టు జీఎం భీ. శ్రీనివాస చారి సమక్షంలో జరిగిన ఈ కౌన్సిలింగ్ లో ఎంసి, టి2 టైప్ క్వార్టర్స్ పై భాగంలో నివాసముంటున్న ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులు అనారోగ్యం కారణాల వల్ల మెట్లు ఎక్కి దిగడానికి ఇబ్బంది పడుతున్నవారికీ పై క్వార్టర్ నుండి క్రింది క్వార్టర్ కేటాయించాలని 19 మంది ఉద్యోగులు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించారు. ఆయా దరఖాస్తులలో పేర్కొన్న విధంగా అనారోగ్య కారణాల ధృవీకరణ పత్రాలను కంపెనీ డాక్టర్ పరిశీలించిన అనంతరం అర్హత గల ఉద్యోగుల జాబితాను రూపొందించారు. క్రింది క్వార్టర్స్ ఖాళీలను బట్టి సీనియారిటీ ప్రకారం క్రింది క్వార్టర్ కేటాయించడం జరుగుతాయని అధికార ప్రతినిధి, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం భీ. శ్రీనివాస చారి, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్, ఎస్ఈ(సివిల్) బి.వి.వి.ఎన్ పాత్రుడు , డా. రమణయ్య, ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై -రాంగోపాల్, ఐఎన్ టియూసి వైస్ ప్రెసిడెంట్ వి కృష్ణం రాజు, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో ఘనంగా ఇన్వెస్టీచర్ సెరెమనీ.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న టు టౌన్ సిఐ ప్రతాప్.




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి ప్రతినిధి జూలై 12, సికే న్యూస్ ప్రతినిధి** చుంచుపల్లి మండలంలోని దన్ బాద్ పంచాయతిలో ఉన్న సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్లో ప్రతి సంవత్సరం జరుపుకొనే విధంగా ఈ సంవత్సరం కూడా ఇన్వెస్టీచర్ సెరెమనీ ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 2 టౌన్ సీఐ డి ప్రతాప్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన తో ఈ కార్యక్రమం ప్రారంభించారు .అనంతరం 2025-26 సంవత్సరంకు స్కూల్ పుపిల్ లీడర్(బాయ్%ఁ% గర్ల్ ) క్లబ్ జనరల్ సెక్రటరీస్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీస్,4 వ క్లాస్ టు 10 వ క్లాస్ ఫోర్ గ్రూప్ కెప్టెన్స్( గ్రీన్,రెడ్,బ్లూ,యెల్లో) ముఖ్య అతిది వీరందరూచేతా ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ముఖ్య అతిథులు విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అంతే కాకుండా పాఠశాలకు విచ్చేసి తమ విలువైన సమయాన్ని కేటాయించినందుకు తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి, వైస్- ప్రిన్సిపాల్ బ్రదర్ జెరోమియాస్ , బ్రదర్ దయాబాన్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు

# అన్నదాతలకు బాసటగా మంత్రి తుమ్మల

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాల పరవళ్ళు
- సాగునీరు లేక ఎండుతున్న పంటలు
- సాగర్ నీటి విడుదలకు కొంతమేర ఆలస్యం
- సీతారామ ప్రాజెక్టు నుంచి నీరు విడుదలకు మంత్రి ఆదేశం
- మంత్రి ఉత్తమ్ తో మాట్లాడిన మంత్రి తుమ్మల
- రెండు జిల్లాల కలెక్టర్లకు నీటి విడుదలకు కీలక ఆదేశాలు
- మంత్రి తుమ్మలకు జేజేలు పలుకుతున్న రైతులు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,(సాయి కౌశిక్),జులై 12,**రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నదాతలకు బాసటగా నిలుస్తున్నారు. శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్ట్ ద్వారా బిజీ కొత్తూరు వద్ద మొదటి పంపు నుంచి సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీరు అందక నారుమల్లు, పొలాలకు ఎండిపోతున్న తరుణంలో పంటలకు గోదావరి నీరు విడుదల చేయించి రైతన్నలకు కొండంత భరోసాగా నిలిచారు.జిల్లాలో వర్షాలు సకాలం లో పడక సాగు నీరు లేక పంటలు ఎండి పోతున్నాయని రైతులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. రైతుల విజ్ఞప్తితో రంగంలోకి దిగిన మంత్రి తుమ్మల రైతాంగాన్ని ఆదుకునేందుకు గోదావరి జలాలు విడుదల చేయాలని నిర్ణయించారు. నిర్ణయమే తరువాయిగా సీతారామ ప్రాజెక్టు నుంచి నీటినీ ఉమ్మడి ఖమ్మంలోని జిల్లా నాగార్జునసాగర్ ఆయకట్టుకు విడుదలపై నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తముమార్ రెడ్డి, కలెక్టర్లతో తుమ్మల మాట్లాడారు. ప్రస్తుతం వర్షాలు లేక, సాగర్ నీరు రాక వరి నారుమళ్లు, పొలాలు ఎండిపోతున్నాయని నాగార్జున సాగర్ నుంచి నీటి విడుదల ఆలస్యమవుతోందని, సీతారామ ప్రాజెక్టు నుంచి విడుదలకు నిర్ణయం తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ కు మంత్రి తుమ్మల సూచించారు. వెనువెంటనే విద్యుత్ శాఖ అధికారులు, ఖమ్మం, భద్రాద్రి జిల్లా కలెక్టర్లతోనూ మంత్రి తుమ్మల మాట్లాడారు. రైతంగ అవసరాలు దృష్ట్యా రైతులను ఆదుకునేందుకు తక్షణమే నీటి విడుదలకు కాంగ్రెస్ సర్కార్ నిర్ణయం తీసుకుంది.పంటలకు ఊపిరి పోసిన మంత్రి తుమ్మల.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలో వైరా, సత్తుపల్లి,వర్షదారం మీద ఆధారపడిన అశ్వరావుపేట, కొత్తగూడెం ,పినపాక నియోజకవర్గాల పరిధిలోని లక్షలాది ఎకరాలకు గోదావరి జలాలు అందించి రైతులకు మంత్రి తుమ్మల ఊపిరి పోశారు. లక్షలాది ఎకరాలలో పంటలు సాగు చేసి, నారుమల్లు పోసి వర్షాలు, సాగర జలాల కోసం చూస్తున్న రైతులకు సాగర్ నీరు కొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్న నేపద్యంలో రైతులు ఆందోళన చెందారు. మంత్రి తుమ్మలకు సమస్యను వివరించారు. నీరు లేకుంటే పంటలు నిలువునా ఎండిపోతాయని తమ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించిన మంత్రి తుమ్మల ఆయకట్టు పరిధిలో రైతులకు నీరు అందించి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. చెప్పిన వెంటనే ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నీరు విడుదల చేయించి... రైతన్నల ఆప్తమిత్రుడిగా చెరగని ముద్ర వేశారు. మంత్రి తుమ్మల అనూహ్య నిర్ణయంతో అన్నదాతలు ఊపిరి పీల్చుకున్నారు. మంత్రి చేసిన కృషికి మంత్రి తుమ్మలకు రైతన్నలు జేజేలు పలుకుతున్నారు.జిల్లా సస్యశ్యామలమే తుమ్మల లక్ష్యం.ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా మంత్రి తుమ్మల కీలక అడుగులు వేస్తున్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ , సీతమ్మ సాగర్ లతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలు తీసుకొచ్చేందుకు విశేష కృషి చేశారు. సీతారామ ప్రాజెక్టు ఆది నుంచి పూర్తి చేసేలా అహర్నిశలు శ్రమించారు. అన్నదాతలు ఇబ్బందుల్లో ఉన్నారనే మాట వినగానే ప్రభుత్వం యంత్రాంగాన్ని మొత్తం కదిలించి రైతులకు నిరంధించేలా చొరవ చూపారు.ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సీతారామ ప్రాజెక్టు ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ పి డీసీఎల్ ఎస్సీ మహేందర్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని జయలక్ష్మి, సిపిఓ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- ఖమ్మం వై.ఎస్సార్ నగర్ లో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై -12:** వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన, ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ విక్రమ్ సింగ్ లతో కలిసి శనివారం, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధి 8వ డివిజన్ వై.ఎస్సార్ నగర్ లో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని 2 ఎకరాల స్థలంలో ఆర్కానట్ (వక్క) మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం క్రింద నాటిన మొక్కలకు రెగ్యులర్ గా వాటరింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో రోడ్డు కిరువైపులా, డివైడర్ల వద్ద మొక్కలు నాటేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు.

రోడ్డు విస్తరణ పనులు చేసే సమయంలో చెట్లను తరలించే టెక్నాలజీ వినియోగించాలని అన్నారు. ప్రజలకు, వాతావరణానికి ఉపయోగపడని మొక్కలు గతంలో నాటే వారని, నేడు ప్రజలకు, రైతులకు ఉపయోగపడే విధంగా మోడల్ ప్లాంటేషన్ లో పంటనిచ్చే ఆర్కానట్ (వక్క) మొక్కలు నాటుతున్నామని అన్నారు.

రోడ్డు మీడియన్ లలో వేసిన కోనోకార్పస్ మొక్కల వల్ల ఆరోగ్యానికి ఇబ్బందని వస్తున్న వార్తల దృష్ట్యా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో పూర్తి స్థాయిలో తొలగించామని, వీటి స్థానంలో మహాగని, ఆర్కానట్ మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అటవీ, సంబంధిత శాఖల అధికారులు, లక్కీ కిడ్స్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి.....

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- రఘునాథపాలెం మండలం కె.వి. బంజర లో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల, పాల్గొన్న జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి రఘునాథపాలెం, జూలై -12:** గ్రామంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

మంత్రివర్యులు, శనివారం రఘునాథపాలెం మండలం కె.వి. బంజరలో కెవి బంజర నుండి క్రొత్త తండా క్రాస్ రోడ్డు వరకు ఎస్.టి.ఎస్.డి.ఎఫ్. నిధులు ఒక కోటి 30 లక్షల అంచనాతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామంలో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని, మనం చేసే పని పది కాలాలపాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులను గ్రామ ప్రజలు పర్యవేక్షించాలని అన్నారు.

నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. గ్రామంలో గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలను ఎంపిక చేసి వారికి 5 లక్షల రూపాయల సహాయం అందించి సొంత ఇళ్ళు నిర్మాణం చేసే విధంగా అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆదాయం వచ్చే పంటల సాగుపై దృష్టి సారించాలి....



- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- నాణ్యమైన పామాయిల్ మొక్కలను మాత్రమే రైతులు నాటేలా చర్యలు
- నవంబర్ నాటికి పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభించాలి
- పామాయిల్ సీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయాలి
- జిల్లాలో వక్క తోట సాగుకు ప్రయోగాత్మకంగా చర్యలు
- కొణిజెర్ల మండలం అంజనాపురంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

**సికె న్యూస్ ప్రతినిధి కొణిజెర్ల, జూలై -12:** రైతులు ఆదాయం వచ్చే పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

మంత్రి, శనివారం కొణిజెర్ల మండలం, అంజనాపురం గ్రామంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ డ్రైవ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ మొక్కల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైతుల సందేహాలను శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.వి. ప్రసాద్ నివృత్తి చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు డ్రిప్ సౌకర్యం త్వరితగతిన ఏర్పాటు చేయాలని, ఆయిల్ పామ్ పంట సాగు లాభాలను వివరిస్తూ పంట విస్తీర్ణం పెరిగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటే సమయంలో తప్పనిసరిగా గుంతలు 2 ఫీట్ల వరకు తవ్వాలని అన్నారు.

ఆయిల్ పామ్ మొక్కల నర్సరీ నుంచి నాణ్యమైన మొక్కలను మాత్రమే రైతులకు అందించాలని, నర్సరీలో ఉన్న లోపాలను పూర్తి స్థాయిలో తొలగించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. పామాయిల్ మొక్కల నాణ్యతను వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు.

పామాయిల్ ఫ్యాక్టరీ నవంబర్ నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రారంభించాలని, ఆ దిశగా పనులు పూర్తి చేయాలని అన్నారు. రిఫైనరీ పనులు కూడా స్థానికంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ఫ్యాక్టరీ త్వరగా ఏర్పాటు చేయడం వల్ల స్థానికంగా ఉపాధి లభించడంతో పాటు ప్రభుత్వానికి, రైతులకు ఆదాయం అధికంగా లభిస్తుందని అన్నారు.

సీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కూడా ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారాలు అందిస్తామని అన్నారు. దేశంలో ఎక్కడా సీడ్ ఫ్యాక్టరీ లేదని, మన దగ్గర ఏర్పాటు చేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి దావోస్ లో ఒప్పందం చేసుకున్నారని, అవసరమైన భూమి రైతులకు ఎటువంటి నష్టం లేకుండా సేకరించేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

మన దగ్గర రెండు, మూడు ఎకరాలలో పామాయిల్ పంట సాగు చేస్తే మల్టీ నేషనల్ కంపెనీలో పని చేస్తే లభించే ఆదాయం కంటే ఎక్కువ సంపాదించే ఆస్కారం ఉంటుందని అన్నారు. ఆధునిక సాంకేతిక వినియోగిస్తూ పామాయిల్ దిగుబడి పెరిగేలా చూడాలని అన్నారు.

వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వక్క మొక్కలు నాటామని అన్నారు. మన దగ్గర పొలాలలో వక్క తోటలు పండించడానికి ప్రయోగాత్మకంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 18 నెలల కాలంలో లక్షా ఐదు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేశామని అన్నారు.

మే నెలలో కురిసిన వర్షాలతో కొంత మంది రైతులు పంట సాగు ప్రారంభించారని, ప్రస్తుతం వారికి ఇబ్బంది కలగకుండా సీతారామ ఎత్తిపోతల పథకం నుంచి జలాలను నాగార్జున సాగర్ ఆయకట్టుకు సరఫరా చేసేందుకు నిర్ణయించి నేడు విడుదల చేశామని అన్నారు.

రైతులు వరి కు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని అన్నారు. ప్రస్తుతం తాను వక్క తోట సాగు చేస్తున్నానని, ఈ పంట 60 సంవత్సరాల పాటు దిగుబడి ఇస్తుందని, తన సాగు బాగా జరిగితే మిగిలిన రైతులకు కూడా ఈ పంట విస్తరించేలా ప్రభుత్వం నుంచి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేడు జరిగిన పామాయిల్ ప్లాంటేషన్ కార్యక్రమం విజ్ఞాన వేదికగా ఉపయోగపడిందని అన్నారు. పామాయిల్ పంట సాగు సంబంధించి చేసే పొరపాట్లు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి క్లుప్తంగా వీడియోలు తయారు చేసి వాట్సప్, యూట్యూబ్ ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు.

పామాయిల్ పంటకు ఖమ్మం జిల్లా పెట్టింది పేరని, ప్రస్తుత వానాకాలం సీజన్ లో 7500 ఎకరాలలో పామాయిల్ పంట విస్తరణ లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటి వరకు 4 వేల ఎకరాల్లో పామాయిల్ పంట విస్తీర్ణం చేశామని, మరో 3 వేల ఎకరాల్లో పంట విస్తీర్ణకు హార్టికల్చర్, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.

ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఉన్న వారి ఇబ్బందులను మంత్రి ఆదేశాలు మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు.

ఆదాయం పెంచే పంటల వైపు రైతులు దృష్టి సారించాలని, మన దగ్గర ఆదర్శవంతమైన రైతులు ఉన్నారని, మంచి పంటల సాగుకు మనం ముందుంటూ ఇతర ప్రాంతాలకు ఆదర్శవంతంగా ఉండాలని, పామాయిల్ సాగులో రైతులకు జిల్లా యంత్రాంగం తరుపున సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు.

కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ రైతులు నమ్మకంతో పామాయిల్ పంట సాగు చేస్తున్నారని, చిన్నకారు రైతులకు నాణ్యమైన మొక్కలను అందించాలని, రైతులు నష్టపోకుండా చూసుకోవాలని, క్షేత్ర స్థాయిలో రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని అన్నారు.

రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ఫ్యాక్టరీ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన సహాయ, సహకారాలు పూర్తి స్థాయిలో అందిస్తామని, ఇప్పటికే 18 సంవత్సరాలు గడిచిందని, ఫ్యాక్టరీ ప్రారంభం ఇంకా ఆలస్యం చేయవద్దని ఎమ్మెల్యే అన్నారు.

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ మంత్రి ప్రోత్సాహంతో తాను కూడా 25 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేయడం జరిగిందని అన్నారు. ఆయిల్ పామ్ పంట పై అవగాహన కార్యక్రమాలు రెగ్యులర్ గా పెట్టాలని అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో రైతులు పామాయిల్ వైపు ఆసక్తి చూపుతున్నారని, ఆ ప్రాంతానికి నాగార్జున సాగర్, భక్త రాందాసు నుంచి సాగు నీళ్ళు వస్తాయని, సీతారామ ప్రాజెక్టు కూడా లింక్ అవుతుందని పుష్కలంగా నీరు అందుబాటులో ఉంటుందని, ఇక్కడ పెద్ద ఎత్తున పామ్ ఆయిల్ పంటలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు.

పామాయిల్ పంట సాగు సబ్సిడీ విడుదల, డ్రిప్ ఏర్పాటుకు ఎటువంటి లిమిట్ పెట్టకుండా ఉండాలని అన్నారు. 5 ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో కూడా ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహకాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, కొణిజర్ల మండల తహసీల్దార్ అరుణ, విద్యుత శాఖ అధికారులు, సంబంధిత శాఖ అధికారులు, శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.వి. ప్రసాద్, గోద్రెజ్ అగ్రోవెట్ ప్రతినిధులు, అగ్రి హార్టికల్చర్ సొసైటీ సలహాదారు నల్లమల వెంకటేశ్వర రావు, ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# చౌలపల్లిలో గొర్రెల మందపై కుక్కల దాడి

- బాధిత రైతు ఎలిగపల్లి కృష్ణయ్యకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆర్థిక సహాయం..

**సి కే న్యూస్ షాద్ నగర్:జులై 12:**ఇటీవల కేశంపేట మండలంలోని చౌలపల్లి గ్రామ రైతు ఎలిగపల్లి కృష్ణయ్య వ్యవసాయ పొలంలో ఉన్న గొర్రెల మందపై కుక్కల గుంపు అకస్మాత్తుగా దాడి చేయడంతో మొత్తం 21 గొర్రెలు మృతి చెందాయి. ఈ విషయం స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారు కృష్ణయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం పంపించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు సాటు రామకృష్ణ, నాగేష్, ఆవుల యాదగిరి, రామస్వామి, లక్ష్మయ్య ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. పదవీ ఉన్నా లేకున్నా నిత్యం ప్రజా సమస్యలు తెలుసుకొని తక్షణమే సందిస్తున్న మాజీ ఎమ్మెల్యే గారిని గ్రామస్థులు కొనియాడారు.



## తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవితను సన్మానించిన తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి విజయ్ కుమార్



సి కే న్యూస్ షాద్ నగర్:జులై 12:తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు నిజామాబాద్ ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత షాద్ నగర్ నియోజకవర్గం పర్యటనా సందర్భంగా సన్మానించిన... తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి విజయ్ కుమార్ తెలంగాణ జాగృతి నాయకులు కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమ నాయకులు, తెలంగాణ వాదులు, బీసీ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ సరఫరాలో అంతరాయం.

- వినియోగదారులు గమనించుకోవాలి

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 12 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ అరూర్ 33/11%ఎజ% సబ్ స్టేషన్ లో అదనపు 33%ఎజ% ఫీడర్ ఏర్పాటు కోసం బే ఎక్స్ టెన్షన్ చేసే పని 13 వ తేదీ ఆదివారం సమయం మధ్యాహ్నం 1 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఆరూరు వెలువర్తి పులిగిల్ల సబ్ స్టేషన్ పరిధిలోగల అన్ని గ్రామాలకు, ఆరూరు, జె ఆర్ పల్లి, ఏఆర్ పల్లి, నర్సాయా గూడెం, గురునాథ్పల్లి, పులిగిల్ల, గోలిగూడెం, లోతుకుంట, వెలువర్తి, కేర్చిపల్లి, ముద్దపురం, మచ్చ గిరి గుట్ట,విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కావున వినియోగదారులు సహకరించగలరని వలిగొండ విద్యుత్ శాఖ ఏఈ.%జీ%. నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య గారి చిత్రపటానికి పాలాభిషేకం

- జాతీయ బీసీ సేన షాద్ నగర్ అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షులు శ్రీ కత్తి చంద్రశేఖర్ గారి పర్యవేక్షణలో



సి కే న్యూస్ షాద్ నగర్:జులై 12:బీసీల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ ఆర్.కృష్ణయ్య గారి నాయకత్వాన్ని గౌరవిస్తూ ఈరోజు మధ్యాహ్నం షాద్ నగర్ ఎండిఓ కార్యాలయం ఎదుట ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం సమీపంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం జాతీయ బీసీ సేన అధ్యక్షులు శ్రీ బర్క కృష్ణన్న గారి ఆదేశాల మేరకు, అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షులు శ్రీ కత్తి చంద్రశేఖర్ గారి పర్యవేక్షణలో ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడిన బీసీ సేన నాయకులు, గత కొద్ది రోజులుగా జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణన్న గారి మార్గదర్శకత్వంలో షాద్ నగర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఉద్యమం ద్వారా 42% బీసీ రిజర్వేషన్ల సాధనకు గట్టి పునాది వేసినట్టు పేర్కొన్నారు. ఈ ఉద్యమ ఫలితంగా బీసీ వర్గాలకు న్యాయం జరగడంతో, ఆ పోరాటంలో కీలక పాత్ర పోషించిన ఆర్. కృష్ణయ్య గారికి కృతజ్ఞతగా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్, అధ్యక్షులు అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప,అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి, అసెంబ్లీ కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్, అసెంబ్లీ యువజన అధ్యక్షులు అలాది శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు తంగిడిపల్లి శంకర్, అసెంబ్లీ కోశాధికారి జమాల్పూర్ చందూలాల్,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్, టౌన్ కార్యదర్శి మల్కాపురం రవి,టౌన్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఫరూక్నగర్ మండల అధ్యక్షురాలు జక్కల జలజ, ఫరూక్ నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సౌజన్య, అసెంబ్లీ ప్రచార కార్యదర్శి మమత, అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు ఏలూరు వసంత,ఉపాధ్యక్షురాలు బాలమని, వార్డు అధ్యక్షురాలు సింధూర, ఫరూక్నగర్ మండల్ ఉపాధ్యక్షురాలు స్రవంతి, కొందర్గ్ మండల అధ్యక్షులు అనిత, మండల చెన్నయ్య,ఫరూక్నగర్ నందిగామ మండల అధ్యక్షులు మహేందర్ ఫరూక్నగర్ అధ్యక్షులు రవి. చౌదర్ గూడా గ్రామ అధ్యక్షులు పుర్ర రాజు చౌదర్ గూడా మండల ఉప అధ్యక్షులు అమృతం దామోదర్. మరియు ఇతరులు పాల్గొన్నారు.

# పట్టణ పేదలకు, శ్రామికులకు ఎర్ర జెండానే అండ.



- వందేళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న చరిత్ర సిపిఐది.
- పాల్వంచ సమగ్రాభివృద్ధి, పారిశ్రామికీరణలో సిపిఐ పెద్దన్న పాత్ర.
- నియోజకవర్గ అభివృద్ధి పార్టీ మరింత విస్తరణకు తోడ్పడాలి.
- జిల్లా, రాష్ట్ర మహాసభలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.
- ఉల్లాసంగా సిపిఐ పాల్వంచ పట్టణ 19వ మహాసభ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 12, పాల్వంచ పట్టణ పేదలకు, శ్రామికులకు ఎర్ర జెండానే అండ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం స్థానిక లారీ అసోసియేషన్ హాల్ నందు సీపీఐ పాల్వంచ పట్టణ 19వ మహాసభ నిర్వహించారు. తొలుత మహాసభలు ప్రారంభం సూచీకగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో కూనంనేని మాట్లాడుతూ వందేళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న చరిత్ర సీపీఐ కు ఉందని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురు లేదని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. కార్మిక, కర్షక, ప్రజల కోసం, ప్రజా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసే సత్తా కమ్యూనిస్టులకే ఉంది అన్నారు. దేశ స్వాతంత్ర్య కోసం, పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర ఉద్యమాలతో ప్రజా చైతన్యాన్ని రగిలించిన పార్టీ సిపిఐ ఎన్నో త్యాగాలు చేస్తూ బ్రిటీష్ కాలం నుండి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేందుకు ఏర్పడిందని స్పష్టం చేశారు. అప్పటి రజాకార్ల, భూస్వాముల, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి దొరలను, దేశ్‌ముఖ్‌ల ను తరిమికొట్టి లక్షలాది ఎకరాల భూమిని పంచి బాంచన్ దొర నీకాల్మోకుత అని బతికే బడుగు బలహీన జీవులు బందూకులు పట్టించి గెరిల్లా రైతాంగ పోరాటం నడిపించిన చరిత్ర సీపీఐదన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజా హక్కుల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. 100ఏండ్ల సుధిర్ణ ప్రస్తానంలో సిపిఐ నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలతో ప్రజలకు, కార్మికవర్గానికి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టిట్టామని, ఎందరో అమరవీరులు నేలకొరిగారని, మరెందరో ప్రజలకోసం తమ జీవితాలను త్యాగం చేశారని వారి ఆశయాలను సాధించేందుకు పార్టీ శ్రేణులు అనునిత్యం శ్రమించాలని కోరారు. ఉద్యమాలు నిర్వహించి నిర్మాణపరంగా గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసే విషయంలో ప్రతి కార్యకర్త కృషిమరువలేనిదన్నారు. తనను నమ్మి అత్యధిక ఓటు వేసి గెలిపించి ప్రజలు ఆశించిన అభివృద్ధి సహకారం చేయటమే తన లక్ష్యమని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా నిలిపేందుకు ప్రతి చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాట్లు, మరింత అభివృద్ధి చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి పార్టీ మరింత విస్తరణకు తోడ్పడాలి అని పిలుపునిచ్చారు. ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, వాడే లక్ష్మి అధ్యక్షతన జరిగిన మహాసభలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, నరటి ప్రసాద్, కల్లూరి వెంకటేశ్వర్లు, మున్నా లక్ష్మీకుమారి, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు గుండాల నాగరాజు, వి పద్మజ, డీ సుధాకర్, ప్రజాసంఘాల నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, వర్క అజిత్, చెన్నయ్య, శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి సునీల్, నిమ్మల రాంబాబు, కోరే కృష్ణ, ఎస్ ఏ రెహమాన్, కాసర్ల రామారావు, ఎస్.కె గౌస్ పాషా, మడుపు ఉపేంద్ర చారి, కుర్రు రమేష్, సత్యనారాయణ, బిక్కులాల్, పద్మ, లక్ష్మీ, రాకేష్, రవి, వెంకట్రామయ్య, శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## 14 మంది కంప్యూటర్ ఆపరేటర్లు, 21 మంది భూ భారతి ఆపరేటర్ల బదిలీ...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై -12:జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి రెవెన్యూ శాఖ ప్రక్షాళన దిశగా చర్యలు చేపట్టారు. రెవెన్యూ శాఖ పరిధిలో ఒకే చోట చాలా కాలం నుండి పనిచేస్తున్న 14 మంది కంప్యూటర్ ఆపరేటర్లను, 21 మంది భూ భారతి ఆపరేటర్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు గాను ఎన్నో ఏళ్లుగా ఒకే చోట పని చేస్తున్న వారిని బదిలీ చేస్తూ కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ శాఖలో సిసిఎల్ఏ పరిధిలో టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్లు, భూభారతి ఆపరేటర్లుగా పనిచేస్తున్న సిబ్బందిని బదిలీ చేసి రిలీవింగ్, జాయినింగ్ కు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత మండలాల తహసిల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు.

పాలనలో జవాబుదారీతనం, పూర్తి పారదర్శకత దిశగా



చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అత్యంత కీలకమైన రెవెన్యూ శాఖలో అన్ని స్థాయిల అధికారులు, సిబ్బంది విధుల్లో అవినీతికి ఆస్కారం లేకుండా, ప్రజలకు న్యాయం చేకూర్చాలనే నిబద్ధతతో నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు.

## కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో 71000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత.

**దాతలు ఎవరైనా కుటుంబాన్ని కి సహాయం చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి.**



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 12. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన గంగ దారి ఉపేందర్ కుటుంబానికి అండగా లింగరాజు పల్లి కుమ్మరి సంఘం మృతుడు గంగాధరి ఉపేందర్ కి ముగ్గురు చిన్న పిల్లలు ఉండడంతో అందరి మనసుని కదిలించింది, ఆ కుటుంబానికి అండగా ఉండాలి లింగరాజు పల్లి కుమ్మరి సంఘం సభ్యులు అందరూ నిర్ణయించి 71000 లు రూపాయలు ఇద్దరి ఆడపిల్లలకు సమానంగా సుకన్య సమృద్ధి యోజన అనే అకౌంట్లో లో డిపాజిట్ చేసి ఆ యొక్క రసీదుని ఆ కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి ఉమా కృష్ణ మరియు కుమ్మరి సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి మహేష్ మరియు కుమ్మరి సంఘం సభ్యులు కుల పెద్దలు అందరూ కలిసి అందజేయడం జరిగింది గ్రామంలో ఇంకోవరైన సేవాగుణంతో వారి కుటుంబానికి సహాయం చేసి ఆదుకోవాలని పత్రిక ద్వారా తెలిపినారు.

## వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ గారిని కలిసిన జనసేన పార్టీ సీనియర్ నేత టోనీ బాబు



సికె న్యూస్ ప్రతినిధి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పి.టోనీ బాబు. తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు చైర్మన్ గా"అబ్దుల్ అజీజ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన టోనీ బాబు. ఈ సందర్భంగా నెల్లూరు నగరంలోని అజీజ్ గారి ఆఫీసు లో కలవడం జరిగింది. ఈమేరకు నెల్లూరు జిల్లాలో ముస్లిం మైనారిటీ బాలబాలికలు,చదువుకొని మంచి మార్కులతో విజయాలు సాధించి. ఉన్నత చదువుల కొరకు ముందుకు వెళ్లలేక. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతూ బాధలు పడుతున్నారు. వక్ఫ్ బోర్డు ద్వారా వారి విద్యావకాశాలకు ప్రత్యేకంగా దృష్టి సారించాలి. అండగా నిలిచి ఉన్నత చదువులకు అండగా ఉండాలని. ఈ సందర్భంగా టోనీ బాబు నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ద్వారా వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో. మైనారిటీ నాయకులు షేక్ షానవాజ్, బాబు గారు తదితరులు పాల్గొన్నారు.

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

**దేవాలయానికి "మేళతాళం" పరికరాన్ని బహుకరించిన అనుమారి వేణుగోపాల్**

**దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం**

సి కే న్యూస్ షాద్ నగర్:జులై 12: షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, అర్చకులు ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పట్టణంలోని ఈశ్వర్ కాలనీకి చెందిన అనుమారి వేణుగోపాల్ అనే భక్తుడు దేవాలయానికి నూతన మేళ తాళం పరికరాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా మేళ తాళం బహుకరించిన అనుమారి వేణుగోపాల్ ను దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పులిమామిడి శ్రీశైలం గౌడ్ పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. భగవంతునికి హారతి ఇచ్చే సమయంలో ఈ మేళ తాళం వినియోగిస్తారు. భక్తులు భగవంతునిపై విశ్వాసంతో ప్రార్థనలు చేసి తమ కోరికలు నెరవేరిన తర్వాత తమకు తోచిన కానుకలు విరాళంగా అందజేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. దేవాలయ అభివృద్ధికి సహకరిస్తున్న భక్తులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, క్యూసెట్ శ్రీనివాస్, ప్రవీణ్ యాదవ్, సుప్ప నర్సింలు, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, లింగమయ్య, శేఖర్ గౌడ్, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా







నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరదలపై ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి.

● వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 12,**గోదావరి నదిలో వరద ప్రవాహం పెరిగే అవకాశం నేపథ్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో శనివారం జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరదల కారణంగా ప్రజలు ఇబ్బందుల కు గురికాకుండా ఉండేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. వరద ముప్పు ఉన్న లోతట్టు గ్రామాల జనాభాను ముందుగానే గుర్తించి, తాత్కాలిక నివాస శిబిరాల ఏర్పాటు, తాగునీటి సరఫరా, వైద్య సేవలు, శుభ్రత, విద్యుత్ సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ప్రజల ప్రాణాలకు ఏమాత్రం హానీ కలగకుండా ఉండేందుకు అన్నివిధాలుగా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాల సహాయాన్ని కోరాలని అధికారులను ఆదేశించారు. పశు వుల రక్షణ, పశువులకు అవసరమైన మేత, మందుల లభ్యతను సైతం ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వర్తిస్తుందని తెలిపారు.

విద్యుత్ అంతరాయం లేకుండా పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ అధికారులు ముందస్తుగానే ముంపు గ్రామాలను పరిశీలన చేయాలన్నారు. ముంపుకు గురయ్యే అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని చెప్పారు. అత్యవసర సేవలకు హెలికాప్టర్ సేవలను వినియోగించుకోవడానికి అనుగుణంగా హెలిపాడ్లు ఏర్పాటు చేయాలని రహదారులు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. వరదల సమయంలో గర్భిణీ మహిళలు ఇబ్బందులు పడకుండా ముందస్తు జాబితాను సిద్ధం చేసి సమీప ఆసుపత్రిలో చేర్పించు విధంగా చర్యలు తీసుకోవాలని, 108 అంబులెన్స్లు అందుబాటులో ఉంచాలని, ప్రమాదం జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలు, ప్రాథమిక వైద్యంపై సిబ్బందికి శిక్షణ నిర్వహించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. వాగులు, వంకలు పొంగిపొర్లుతుంటాయని ప్రజలు దాటే ప్రయత్నం చేయకుండా భారీ గేడింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే గోదావరి వరదలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా ప్రణాళికలు చేపట్టాలని అన్ని శాఖల అధికారులను మంత్రి ఆదేశించారు.

ఈ సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, లోకల్ బాడీస్ అదన కలెక్టర్ విద్యా చందన, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ఎస్ ఇ శ్రీనివాస్ రెడ్డి, ఎన్పీడీసీఎల్ మహేందర్, ఆర్ అండ్ బి ఈ ఈ రమణారావు, డిఎంహెచ్వో జయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సంజీవరావు, కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, కలెక్టరేట్ ఓ ఎస్ డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల కోసం బహు సేవల,డె కేర్ కేంద్రాలు ఏర్పాటు

● జిల్లా సంక్షేమ అధికారి హైమావతి

**జూలై 12 (సీ కే న్యూస్) చేగుంట**: మెదక్ జిల్లాలో శనివారం నాడు వృద్ధుల జీవిత నాణ్యతను మెరుగు పెంపొందించడానికి, మహిళ,శిశు, దివ్యాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖ, తెలంగాణ ప్రభుత్వం, మెదక్ జిల్లాలో ఉన్న ప్రతి కేంద్రంలో 50 మంది వృద్ధుల కోసం బహుళ సేవలు, డే కేర్, కేంద్రాల స్థాపనకు ముందుకు వచ్చిందని,ఈ కేంద్రాల్లో వృద్ధుల, ఆరోగ్య పరీక్షలు, వినోద కార్యక్రమాలు, కౌన్సిలింగ్, పోషకాహారం, దినసరి జీవన సహాయ సేవలు, అందించబడతాయని, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగ అమలు చేయడానికి, మెదక్ జిల్లాలో, ఈ కేంద్రాలను స్థాపించి, నడిపించడానికి, అర్హత గల, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు , జిల్లా సంక్షేమ అధికారి హైమావతి ఒక ప్రకటన తెలిపారు,

దరఖాస్తు ప్రారంభం తేదీ, 13-07-2025,నుండి 17-07-2025, సాయంత్రం ఐదు వరకు కార్యాలయం లో ఇవ్వవలసిందిగా అన్నారు, అభ్యర్థించబడిన, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోలు, తమ అర్హత ప్రమాణ పత్రాలను, అనుసరించి, వృద్ధుల సంక్షేమ, ఆరోగ్య సేవలు, సేవలు అందించడంలో , అనుభవం కలిగిన సంస్థలకు, మొదట ప్రాధాన్యత ఉంటుందని, అవసరమైన డాక్యుమెంట్లతో పాటు దరఖాస్తులను, గడువు లో, జిల్లా సంక్షేమ అధికారి కార్యాల నందు సమర్పించాలని వారు అన్నారు,



# లారీ కొట్టడంతో వ్యక్తి మృతి

**జూలై 12 (సీ కే న్యూస్) చేగుంట**:శనివారం నాడు ఉదయం 7-30 గంటలకు అంతారం రాఘవేందర్ తండ్రి నరసింగరావు, వయసు 39 సంవత్సరములు, కులము గౌడ,వృత్తి ప్రైవేట్ జాబు, నివాసము తూప్రాన్, పని నిమిత్తము తన గ్లామర్ బైక్ %ఖూ 35 ఎ%6272 గలదానిపై చేగుంటకు వెళ్లి తిరిగి తూప్రాణుకు వెళుతుండగా మార్గమధ్యలో రామంతపూర్ గ్రామ శివారులోని %వూ% పెట్రోల్ పంపు దాటిన తర్వాత తన వెనుకాల వస్తున్న ట్రాలీ లారీ నెంబర్ %చీ01ూజీ%3175 గల లారీ డ్రైవరు తన లారీని అతివేగముగా జాగ్రత్తగా నడపి వెనుక నుంచి టక్కరి ఇవ్వగా బైకుపై ఉన్నా రాఘవేందర్ గౌడ్ మీద పడగా తలకు బలమైన రక్త గాయమైనది అదే సమయంలో ఆర్టీసీ బస్సు అతని యొక్క కుడికాలు మీద నుండి వెళ్లినది వెంటనే 108 అంబులెన్స్ లో తూప్రానికి తరలించగా మార్గమధ్యలోని చనిపోయినాడు ఇట్టి విషయంలో మృతిని భార్య లావణ్య, వయసు 35 సంవత్సరములు, నివాసం తూప్రాణ గారు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు

# రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి





**గీసుకొండ మండలం (సీ కే న్యూస్)**పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం

గీసుగోండ మండలం కొనయమాకుల రైతు వేదిక యందు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గీసుగొండ మండలం కోనాయ మాకుల రైతు వేదిక యందు 15వ,16 వ డివిజన్ మరియు గీసుగొండ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి ద్వారా ఇప్పటివరకు 4030 మంది లబ్ధిదారులకు 27 కోట్ల 63 లక్షల 72 వేల 700 రూపాయలు పంపిణీ చేసామన్నారు. పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుందని, అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఇప్పటివరకు 14 విడతలుగా పంపిణీ చేశామని, గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ వాళ్లు అంటేనే సీఎంఆర్ఎఫ్ %డ% కళ్యాణ లక్ష్మి పక్కన పెట్టే వారిని, కాంగ్రెస్ ప్రభుత్వం లో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి తేడా గుర్తించాలని, గత ఉమ్మడి ఆంధ్ర పాలకుల కంటే ఎక్కువగా కల్వకుంట్ల ఫ్యామిలీ దోచుకున్నారన్నారు. టిఆర్ఎస్ నాయకులు బోగస్ మాటలతో నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని, బిఆర్ఎస్ కుటుంబం రాబందుల ఓ కుటుంబమని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలన్నారు. సోషల్ మీడియా వేదిక ద్వారా బిఆర్ఎస్, బిజెపి నాయకుల అసత్యపు ప్రచారాలను త్రిప్పి కొట్టాలని అన్నారు.

# స్ఫూర్తి కుటుంబం - తెలంగాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ విశ్వ గురుపౌర్ణమి వేడుకలు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం**:ఆధ్యాత్మిక గురువు శ్రీ గురు విశ్వస్ఫూర్తి స్థాపించిన స్ఫూర్తి కుటుంబం-తెలంగాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని రోటరీ నగర్ ప్రాంతంలో గల ఎస్.ఆర్. ఫంక్షన్ నందు వారి భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవర్నమెంట్ మెడికల్ కాలేజి వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి ప్రొఫెసర్ సి. సరిత ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభోపన్యాసం చేసారు. సభనుద్దేశించి మాట్లాడుతూ, "ఇతరుల భావాలను అర్థం చేసుకుని, సానుభూతితో వారికి సహాయం చేయాలనే ఆలోచనను కలిగించే భావమే - మానవత్వం. కానీ సామజిక వాస్తవిక పరిస్థితులు దానికి విరుద్ధంగా ఉండి, పరస్పర అనుమానం, అవమానం, అహంకార, శతృభావం వంటివి, మనిషికి వారసత్వంగా వస్తున్నాయి. వాటి ఫలితంగా మనిషి నైతిక పతనం చెందుతూ, మానవ సమాజం వినాశనం వైపు వడివడిగా అడుగులు వేస్తుంది. మనిషిలో పశుత్వాన్ని, క్రూరత్వాన్ని తొలగించి, మానవ సహజ తత్వమైన మానవత్వాన్ని మనిషిలో నాటడమే దీనికి ఏకైక పరిష్కారం. మనిషిలో మానవత్వం - సమాజంలో ఆత్మీయతా భావం స్థాపించడమే లక్ష్యంగా, శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారు, వారి జీవితాన్ని మానవ జాతికి అంకితం చేసారు" అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మరొక ఆత్మీయ అతిథి ఖమ్మం డిస్ట్రిక్ట్ హెల్త్ ఆఫీసర్ శ్రీ డా. రాజశేఖర్ మాట్లాడుతూ, " మనిషిలో మానవత్వం పెంపొందించడానికి , అలాగే ఆధ్యాత్మికంగా ప్రస్థానం సాగించడానికి "ధ్యానమనోప్రస్థాన (ఆసన - ప్రాణాయామ -ధ్యాన) సాధనను శ్రీ గురు విశ్వస్ఫూర్తి సూత్రీకరించి మానవాళికి మార్గోపదేశం చేస్తున్నారు. ఇలాంటి గురువు దొరకడం జన్మ ధ్యన్యతే" అని తెలియజేసారు. అలాగే ఈ కార్యక్రమాలలో మరొక వైద్యాధికారి శ్రీ డా. డి. రామారావు కూడా ప్రసంగిస్తూ "మానవులంతా మానవతతో, వసుదైక కుటుంబంగా "గ్లోబల్ మానవతా స్ఫూర్తిని నెలకొల్పడమే ధ్యేయంగా, ఈ ట్రస్ట్ అవిరామ కృషి చేస్తుంది" అని తెలియజేసారు. ఈ గురు పౌర్ణమి కార్యక్రమంలో 300 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోట్రస్టీ జె. వెంకటేశ్వరరావు, ట్రస్ట్ జోనల్ ఇంచార్జి ఎన్. రవికుమార్ లతో పాటు, కె. వెంకటేష్, కె. రాధాకృష్ణ, శ్రీమతి శ్రీకళా రెడ్డి, శ్రీమతి శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు నుంచి మాణిక్యరాం కు ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

నెరవేరిన మారుమూల ప్రాంత ప్రజల కోరిక




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,( వెంకటేష్)జూలై 12,**ఇల్లెందు నుండి బోయితండా గ్రామ పంచాయతీ సర్వేతండా , మాణిక్యరాం వరకు ఆర్టీసీ బస్సు సర్వీసును ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం ప్రారంభించారు. ప్రయాణికులతో కలిసి ఇల్లెందు నుండి సర్వే తండా వరకు ఎమ్మెల్యే ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుమూల ప్రాంత ప్రజల కోరిక తీరినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మార్కెట్ చైర్మన్ బానోత్ రాంబాబు, ఆర్టీసి అధికారులు, మండల మాజీ ఎంపీపీ, చీమల నాగరత్నం జానీ, మండల రాము, మండలాధ్యక్షుడు పులి సైదులు,డీసీసీబీ డైరెక్టర్ జనగం కొటేశ్వర్‌రావు, టౌన్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్‌రావు, జాఫర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అరెం కిరణ్, నాయకులు కిన్నెర నర్సయ్య, కృష్ణ ప్రసాద్, చెన్నూరి కృష్ణ, చెన్నూరి శ్రీను, తాటి భిక్షం, దండుగుల శివ, బండి ఆనంద్, బానోత్ శారద, పాయం స్వాతి, కల్తీ పద్మ, మంకిడి కృష్ణ, సంపత్, పొడుగు సంపత్, బానోత్ భానుచందర్, బానోత్ రమేశ్, బానోత్ జగదీశ్, గంగావత్ పిక్లా, గంగావత్ పట్టి పాల్గొన్నారు.

# ట్రైబల్స్‌పై చేసిన వ్యాఖ్యలపై చర్యలు ఎందుకు లేవని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న గిరిజన సంఘాలు

● అల్లు అర్జున్‌కి ఒక న్యాయం ... విజయ్ దేవరకొండకి ఇంకొకదేంటి?

● గిరిజనుల ఆవేదన వ్యక్తం చేస్తున్న యువనేత ఆకాష్ నాయక్




**సి కే న్యూస్ షాద్ నగర్:జులై 12**:గిరిజనుల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన సినీ నటుడు విజయ్ దేవరకొండపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినా ఇప్పటికీ అతడిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడాన్ని గిరిజన సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఈ మేరకు గిరిజన యువ నేత ఆకాష్ నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ...సినీ నటుడు అల్లు అర్జున్‌కి ఒక న్యాయం, విజయ్ దేవరకొండకి ఇంకొక న్యాయమా? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ట్రైబల్ కమ్యూనిటీని పాకిస్తాన్ ఉగ్రవాదులతో పోల్చిన వ్యక్తిని ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడం దారుణం. కేవలం నామమాత్రంగా కేసు నమోదు చేసి ఊరుకున్న ప్రభుత్వం ఏ సంకేతాలు ఇస్తోంది? అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.విజయ్ దేవరకొండను తక్షణమే అరెస్ట్ చేసి, గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని, పోలీస్ శాఖను గిరిజన యువ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.బాధిత గిరిజన సమాజానికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు సంతోష్ నాయక్, ఆకాష్ చౌవన్,ప్రకాష్ నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 'సలార్ 2' అనుమానాలు... సమాధానాలు!



ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన 'సలార్' సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. సలార్ వచ్చిన వెంటనే సలార్ 2 సైతం వస్తుందని మేకర్స్ స్వయంగా చెప్పారు. కానీ రెండేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు సలార్ 2 విషయమై దర్శకుడు ప్రశాంత్ నీల్ నోరు మెదపడం లేదు. సలార్ 2 సినిమాలో అసలైన కంటెంట్ ఉంటుందని, సినిమా కథ మొత్తం అందులోనే ఉంటుందని మేకర్స్ చెబుతూ వచ్చారు. మొదటి పార్ట్ చూసిన ప్రతి ఒక్కరూ సినిమాలో మిగిలి పోయిన ప్రశ్నలకు రెండో పార్ట్‌లో సమాధానాలు ఉంటాయని ఎదురు చూస్తున్నారు. కానీ ప్రశాంత్ నీల్ మాత్రం సలార్ 2 సినిమాను ఎప్పుడు తీసుకు వచ్చేది చెప్పడం లేదు. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ 'డ్రాగన్' సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ఎన్టీఆర్ హీరోగా రూపొందుతున్న డ్రాగన్ సినిమాను వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. డ్రాగన్ సినిమా షూటింగ్ ఇప్పటికే సగానికి పైగా పూర్తి చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఈ సినిమాపై చాలా అంచనాలు పెట్టుకుని ఎదురు చూస్తున్నారు, డ్రాగన్ సినిమా షూటింగ్ ప్రారంభం అయినప్పటి నుంచి అంచనాలు పెరుగుతూనే ఉన్నాయి. డ్రాగన్ సినిమా తర్వాత సలార్ 2 వస్తుందని అంతా భావిస్తున్నారు. ఇటీవల ప్రశాంత్ నీల్ కొత్త ప్రాజెక్ట్‌కు కమిట్ అయ్యాడు. అల్లు అర్జున్‌తో ఒక సినిమాను ప్రశాంత్ నీల్ చేయబోతున్నాడు. ప్రస్తుతం అట్లీతో అల్లు అర్జున్ చేస్తున్న సినిమా పూర్తి అయిన తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో నటించే అవకాశాలు ఉన్నాయి. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న డ్రాగన్ సినిమా విడుదల తర్వాత సలార్ 2 విడుదల ఉంటుందని ఎదురు చూస్తున్న వారికి అల్లు అర్జున్‌తో ప్రశాంత్ నీల్ మూవీ అంటూ వస్తున్న వార్తలు కలవరానికి గురి చేస్తున్నాయి. సలార్ 2 సినిమా ఉండదేమో అని కూడా కొందరు కామెంట్స్ చేస్తున్నారు. కానీ సలార్ 2 గురించి చాలా మందికి తెలియని విషయం ఏంటంటే ఇప్పటికే ఆ సినిమా షూటింగ్ 80 నుంచి 90 శాతం పూర్తి చేశారు. కనుక విడుదల కచ్చితంగా ఉండక పోవడం అనేది ఉండదు. సలార్ 2 నేడు కాకుంటే మరికొన్ని రోజుల తర్వాత అయినా విడుదల ఉంటుంది.సలార్ 2 సినిమా 2026 ద్వితీయార్థంలో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. డ్రాగన్ సినిమా విడుదల తర్వాత రెండు నెలల సమయం తీసుకుని దర్శకుడు ప్రశాంత్ నీల్ సలార్ 2 ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. సలార్ 2 వంటి సినిమాలు ఎంతగా వెయిట్ చేయిస్తే అంతగా వెయిట్ పెరుగుతాయి. అందుకే సలార్ 2 ను కాస్త ఆలస్యంగా తీసుకు రావడం మంచిది అనే అభిప్రాయంతో ప్రశాంత్ నీల్ ఉండవచ్చు అనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. సలార్ 2 మొత్తానికే క్యాన్సల్ అయ్యి ఉండవచ్చు అంటూ సోషల్ మీడియాలో కొందరు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవం. ఖచ్చితంగా సలార్ 2 ఉంటుంది, అది మొదటి పార్ట్‌ను మించి ఉండటం మాత్రమే కాకుండా అంతకు మించి అన్నట్లు వసూళ్లు నమోదు చేయడం ఖాయం.




**శ్రీజితా ఘోష్ ఒక ఆత్మీయ క్షణాన్ని పంచుకున్నారు**



**చీరలో ఆకాంక్ష శర్మ యొక్క సొగసైన లుక్**

## టాప్ హీరోయిన్‌పై కక్ష కట్టిన హీరోల భార్యలు



హీరోయిన్ తో మ్యారీడ్ హీరో చనువుగా ఉంటే, ముప్పు ఆ ఇద్దరిలో ఎవరికి? అంటే.. కచ్చితంగా చనువుగా ఉన్న ఆ హీరోయిన్‌కే. అలాంటి వైరం కారణంగానే ఈ బాలీవుడ్ టాప్ హీరోయిన్ ఇండస్ట్రీలో అవకాశాలు కోల్పోయింది. సదరు హీరోగారి భార్యామణి తనకు అవకాశాలు రాకుండా ప్రముఖ దర్శకనిర్మాతలను ప్రభావితం చేసిందని కథనాలొచ్చాయి. ఈ ఎపిసోడ్ లో టాప్ హీరోయిన్ మరెవరో కాదు.. గ్లోబల్ ఐకాన్ గా ప్రియాంక చోప్రా. కింగ్ ఖాన్ షారూఖ్ తో ప్రియాంక చోప్రా ఎఫైర్ సాగించిందని అప్పట్లో చాలా కథనాలు వైరల్ అయ్యాయి. ఆ సమయంలో షారూఖ్ భార్య గౌరీ ఖాన్ చాలా అభద్రతకు లోనయ్యారని కథనాలొచ్చాయి. అంతేకాదు ఆ తర్వాత ప్రియాంక చోప్రాకు అవకాశాలు రాకుండా నిలువరించారని, కరణ్ జోహార్ సహా ప్రముఖ దర్శకనిర్మాతలను ప్రభావితం చేసారని కూడా గుసగుసలు వినిపించాయి. ఒకానొక సమయంలో తనను బాలీవుడ్ అనధికారికంగా నిషేధించిందని, తనపై కుట్రలు చేసారని కూడా ప్రియాంక చోప్రా బహిరంగంగా వ్యాఖ్యానించారు.అయితే ప్రియాంక చోప్రాకు కేవలం షారూఖ్ ఖాన్ భార్య మాత్రమే శత్రువు కాదు. ఇప్పుడు మరో ప్రముఖ హీరో అక్షయ్ కుమార్ భార్య ట్వింకిల్ ఖన్నా కూడా శత్రువు అనే విషయం బయటపడింది. ఓ ఇంటర్వ్యూలో అక్షయ్ కుమార్ తో పది సినిమాలు తెరకెక్కించిన దర్శన్ బాలీవుడ్ హంగామాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అక్షయ్ కుమార్ భార్య ట్వింకిల్ ఖన్నా తో సమస్య ఏర్పడిందని తెలిపాడు. ప్రియాంక చోప్రాతో అక్షయ్ కలిసి పనిచేయడం వల్ల తనకు సమస్యలు తలెత్తాయని వెల్లడించాడు. ట్వింకిల్ కు ప్రియాంకతో కొన్ని సమస్యలు ఉండేవని అన్నాడు. ఈ వృత్తిలో కొన్ని సవాళ్లు ఉంటాయి. కొన్నిసార్లు సాన్నిహిత్యం చిక్కులు తెస్తుంది. మీడియా రెగ్యులర్ గా దర్శకనిర్మాతలకు ఎదురయ్యే నష్టాన్ని గ్రహించకుండా అతిశయోక్తి చేస్తుంది అని దర్శన్ వివరించారు.